

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 25 | జూలై | 2025 | పేజీలు : 21


## శ్రావణమాస ఉత్సవాలకు

# ముస్తాబైన కోటగుళ్ళు

నేటి నుండి మాసోత్సవాలు ప్రారంభం



2 లో

# వీరభద్ర స్వామికి లక్ష బిల్వార్చన



2 లో



# వాగుదాటితేనే అల్లిగూడెంకు వైద్యం

గర్భిణి మహిళ పురిటి నొప్పులతో అవస్థలు

ఉధృతంగా ప్రవహిస్తున్నవాగు

గ్రామస్తులంతా చేతులపైనే కావడివలే మోసి వాగూదాటించే

పోచాపురం కంటైనర్ ఆసుపత్రి కి తరలించే గ్రామస్తులు

తాడ్వాయి జూలై 24మేజర్ న్యూస్ సూర్య... మండలంలోని అల్లిగూడెం గ్రామంలో అడవి బిడ్డలకు ఆపదవస్తే, వైద్యం అందక అరణ్యరోదన అంతా ఇంత కాదు. కోట్లాది రూపాయలు గిరిజనుల కోసం ప్రభుత్వం వెచ్చించుతుంది. ఆ సౌకర్యాలు గిరిజనులుకు దరిచేరడంలేదు అడవిలో ఉంటున్న అల్లిగూడెం ఓ గర్భిణి మహిళ పురిటి నొప్పులతో కొట్టుమిట్టాడుతుంది. ఓ వైపున వర్షం, మరొకవైపున మిగతా 2లో..




## ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



6 లో

## జనగామ లో వికసించిన బ్రహ్మ కమలం పువ్వు







**TALLA PADMAVATHI COLLEGE OF ENGINEERING AUTONOMOUS**

**Tekulagudem Road, Somidi, Kazipet, Hanamkonda-506003**

(Affiliated to JNTUH, Approved by AICTE, New Delhi, NAAC ACCREDITED)

Phone No: 9985380318, 7799116483

SPOT ADMISSIONS FOR ECET-2025 (LATERAL ENTRY)

Interested and eligible candidates can attend for spot admissions on 26-07-2025 for vacant seats in the following branches

B. TECH CSE, ECE, CSE(AI&ML)

Candidates have to submit their original certificates and prescribed fee as per norms. The spot admissions will be made as per the guidelines issued by the Convenor TGECET-20235

Sd/-
Secretary & Correspondent

# వాగుదాటితేనే అల్లిగూడెంకు వైద్యం

మొదటి పేజీ తరువాయి..

వాగుపొంగిప్రవహిస్తుంది. బుధవారం గ్రామస్తుల సహాయంతో ఆమహిళను తీసుకుని వాగువద్దకు వచ్చారు. భయపడకుండా చేతులపై మోసుకుని వాగుదాటిం చారు. అవతల ట్రాక్టర్ పై తీసుకుని, పోచాపురం తీసుకరాగా స్టాప్ నర్సు తాత్కాలిక వైద్యం చేసింది. అనంతరం అంబులేన్స్ ద్వార ములుగు ఆస్పత్రికి తరలించారు.డాక్టర్లు మెరుగైన వైద్యం చేసారు తల్లి బిడ్డను క్షేమంగా ఉన్నారు.

## వాగుపై వంతెన నిర్మించాలి

వాగుపై వంతెన నిర్మించాలని అల్లిగూడెం గ్రామస్తులు కోరుతున్నారు. వంతెనలేక వాగుదాటాలంటె ప్రాణాలను అరచేతిలో పెట్టుకోని దాట వలసివస్తుంది.వర్షాకాలమంతా ఇబ్బందులు పడవలసి వస్తుందంటున్నారు. ఊరిలో వైద్యం చేయాలంటే దాటాల్సిందేఐటిడి ఏఉన్నప్పటికి ఆదుకునే నాదుడే లేడని ఆరోపిస్తున్నారు.ఇప్పటికైన మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని అల్లిగూడెం గ్రామస్తులు కోరుతున్నారు.

## కంటైనర్ ఆసుపత్రిలో సరైన వైద్యం ఉండాలి



పోచాపురంలోని కంటైనర్ ఆసుపత్రిలో సరైన వైద్యం ఏర్పాటుచేస్తె బాగుంటుందని గిరిజనులు కోరుతున్నారు. అడవుల్లో గుట్టల మద్యన ఉంటున్న అల్లిగూడెం గిరిజనులకు అవస్తలు తప్పడం లేదంటున్నారు. మాగ్రామం పోచాపురం కు 5 కిలోమిటర్లు ఉంటుంది. మద్యలో వాగుప్రవహిస్తుందని తెలిపారు. వర్షాకాలం ఈగ్రామం బయటకు వెల్లలేకుండా ఉంటామని గ్రామస్తులు తెలిపారు. వైద్యంకోసం ములుగు ఆసుపత్రికి వెల్లాలి. వాగుదాటుతుండగా కొట్టుక పోతె ప్రాణాలు పోతాయని తెలిపారు.

---

## ప్రజలకు మెరుగైన సేవలు అందించి...

# ఆరోగ్య జిల్లాగా మార్చాలి




### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూలై 24, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలకు మెరుగైన సేవలందించి ఆరోగ్య జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.గురువారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు జిల్లాలో జరుగు ఆరోగ్య కార్యక్రమాలపై పి పి టి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల వివరాలు తెలుసుకొని వారు చేయు ఆరోగ్య కార్యక్రమాలపై విపులంగా చర్చించి తగిన సూచనలు చేశారు. ముందుగా ఆర్ బి ఎస్ కే సిబ్బంది అందించే సేవలపై మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలలో అంగన్వాడి సెంటర్లో పిల్లలను పరీక్షలు చేసి వారికి ఆరోగ్యం పై తగిన అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలని కోరారు. కిషోర్ బాలబాలికలకు ప్రారంభించబోయే కార్యక్రమాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి పరీక్షలు నిర్వహించి వారిలో ఉన్న ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించి తగిన చికిత్సలు అందించాలన్నారు. వైద్యాధికారులు ప్రతి శనివారము పాఠశాలను సందర్శించి పిల్లలకు స్ఫూర్తి కార్యక్రమం పై అవగాహన కల్పించి వారిని మానసికంగా మంచి పౌరులుగా తయారు చేయడానికి కృషి చేయాలని అన్నారు. జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులకు గుర్తించి వారికి తగిన చికిత్సలు అందించి ఆరోగ్యంపై అవగాహన, పౌష్టిక ఆహారము తీసుకునేటట్లు ప్రోత్సహించాలని కోరారు. టీ హబ్ లో నిర్వహించే పరీక్షలు సకాలంలో చేరవేసి వ్యాధులకు అనుకూలంగా చికిత్స అందించాలని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు అందేటట్లు అవగాహన కల్పించి సేవలు పెంచాలని సూచించినారు.ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ నిరంతరము పర్యవేక్షించి లక్ష్యాన్ని సాధించాలని,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల స్థలాలను గుర్తించి కేటాయించిన బడ్జెట్ ప్రకారము సంబంధిత అధికారులతో సమన్వయపరచుకొని భవనాల నిర్మాణాలు పూర్తి అయ్యేటట్టు చూడాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ల్యాబ్ సేవలు విస్తృతం చేసి ప్రజల ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వర్తించి తగిన చికిత్సలు అందించాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో సంక్రమించే అంటువ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు తీవ్రమైన నీళ్ల విరేచనాలు మొదలగు వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, సమస్యలు ఉన్న ప్రజలకు వెంటనే తగిన పరీక్షలు చికిత్సలు అందించాలని సూచించారు. జిల్లాలో కుష్టి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని స్క్రీనింగ్ చేసి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి జిల్లా సైకియాట్రిస్ట్ ద్వారా తగిన కౌన్సిలింగ్ నిర్వహించి చికిత్సలు అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మోహన్ సింగ్, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ నిఖిల్ స్వరూప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు , బస్తీ దవాకాన డాక్టర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఫిజియోథెరపీ డాక్టర్ నరసింహారెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, డిపిఓ అర్చన, డిడిఎం నిఖిల్ రెడ్డి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

---



## శ్రావణమాస ఉత్సవాలకు

# ముస్తాబైన కోటగుళ్ళు

**నేటి నుండి మాసో త్సవాలు ప్రారంభం**

**నెలరోజుల పాటు ప్రత్యేక పూజలు**

**సోమ, శుక్రవారాల్లో స్వామి వారికి**

**రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

**కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**



గణపురం,జూలై 24 మేజర్ న్యూస్ సూర్య:శ్రావణమాస ఉత్సవాలకు కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు ముస్తాబయ్యాయి. నేడు శుక్రవారం జులై 25 నుండి ఆగస్టు 23 వరకు ఆలయంలో ఉత్సవాలు జరగనున్నాయి. పవిత్రమైన శ్రావణమాసం సందర్భంగా సోమ శుక్రవారాల్లో గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వర స్వామికి రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించనున్నారు.ప్రత్యేక దినాల్లో స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించనున్నారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించను న్నారు. నెలరోజుల పాటు జరిగే శ్రావణమాస ఉత్సవాలకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది.

## వీరభద్ర స్వామికి లక్ష బిల్వార్చన



భీమదేవరపల్లి, జూలై 24 (మేజర్ న్యూస్ సూర్య): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ఆషాడ మాసం అమావాస్య సందర్భంగా వీరభద్రుడికి ఆలయ అర్చకులు లక్ష బిల్వార్చన, చండీ హోమం నిర్వహించారు. గురువారం వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భద్రకాళీ అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, నిత్యోపాసన, మంత్రపుష్పం గావించి లక్ష బిల్వాలతో అర్చన గావించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణలతో చండీహోమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఇందులో ఆలయ ఈవో కిషన్ రావు, అర్చకులు రాజయ్య, రాంబాబు, శ్రీకాంత్, సందీప్ భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రజావాణిలో ఆరే ఎరుకల లంబాడి భాష పదాలకు ప్రజల తీర్మానం

### లంబాడ భాష లిపిని భారత దేశంలో అన్ని రాష్ట్రాలలో వాడకంలోకి తేవాలి

### భాష లిపి రైటర్ ధరావత్ సాంబయ్య నాయక్



సంగెం, జులై 24 (మేజర్ న్యూస్ సూర్య ): తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్రా ప్రభుత్వం ప్రజ పాలన ప్రజవాణిలో ఆరే,ఎరుకల, లంబాడి బాషలను ప్రజలు తీర్మానం చేసి పదలను ఆమెదించారని ప్రజ నాయక్ పార్టీ ప్రధాన వ్యవస్థాపకుడు ధరావత్ సాంబయ్య నాయక్ అన్నారు. గురువారం రోజు సంగెం మండలం చింతలపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎనికలు ఈ ముడుంచల పంచాయతి వ్యవస్థ పద్ధతి వర్తిస్తుందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలోఆరే బాష మాట్లాడే ప్రజలుబి.సి. రిజర్వేషన్ వర్తిస్తోందని స్థానిక సంస్థ ఎన్నికలలో ఎం. పీటీసీ. జడ్పీటీసీ ఎన్నికల్లో ఆరే భాష మాట్లాడే ప్రజలకు బీసీ. రిజర్వేషన్ వర్తిస్తుంది అన్నారు.లంబడ ఎరుకల బాష మాట్లాడే ప్రజలకు ఎస్ టి . రిజర్వేషన్ వర్తి స్తుంది . స్థానిక ఎన్నికల ఎం.పీటీ.సి జడ్పీటీసీ 250 ఎరుకల లంబడి మాట్లాడే ప్రజలు ఎస్టి రిజర్వేషన్లు వర్తిస్తుంది. ఈ నాలుగు బాషలను ప్రజలు తీర్మానం చేసి ఆమోదించారని సాంబయ్య నాయక్ అన్నారు. గీసుగొాడ మండలంలోని ఊకల్ గ్రామ పంచాయతీలో పన్నెండు జాతులకు చెందిన ఆర్యబాషను ఊకల్ గ్రామానికి చెందిన ప్రజలు పదాలను తీర్మానం చేసి ఆమోదించారు.ఆర్యను ఇండన్ గ్రీకు బాషను ప్రపంచ వ్యాప్తంగా భారతదేశంలోని రాష్ట్రాలలో జిల్లాలలో వివిధ గ్రామపంచాయితిలలో బాషను తీర్మానము చేసి ఆమోదించాలని సాంబనాయక్ కోరారు.

## బొల్లారం గిరిజన రైతులు సమిష్టిగా చందాలు వేసుకుని ట్రాక్టర్లు, జెసిబీలతో బుంగను పూడ్చారు

### ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలి



వెంకటాపురం, నూగూరు జులై 24, సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో పాలెం ప్రాజెక్టు ప్రధాన పంట కాలువకు బొల్లారం వద్ద బుంగ ఏర్పడింది. కాలువకు గండి పడే ప్రమాదం ఉందని ఆందోళనతో బొల్లారం గిరిజనరైతులు సమిష్టిగా చందాలు వేసుకుని ట్రాక్టర్లు, జెసిబీలతో బుంగను పూడ్చారు. సుమారు రూ.10 వేలు ఖర్చు చేసి తాము శ్రమదానం చేశారు ఈ ప్రాజెక్టుకు 14 కిలోమీటర్ల ప్రధాన కాలువ ఉన్నా, లస్కర్లు లేకపోవడం, ఇంజనీరింగ్ అధికారులు పట్టణాల్లో ఉండిపోవడం వల్ల కాలువ సంరక్షణ నిర్లక్ష్యంగా మారిందని గిరిజనులు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు . తమ పంట పొలాలు కొట్టుకుపోకుండా రక్షించుకునేందుకు చర్యలు తీసుకున్న గిరిజన రైతులు, బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న పాలెం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు ములుగు జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.




# ఉపాధ్యాయునిగా విద్యార్థులతో మమేకమైన కలెక్టర్

### విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచన

### చదువే ఆయుధంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు పిలుపు

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



గోవిందరావుపేట, జులై 24 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం గోవిందరావుపేట మండలం పసర గ్రామంలోని జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించి గురువారం హాజరైన టీచర్ల వివరాలను రిజిస్టర్, అలాగే మధ్యాహ్న భోజనంకి సంబంధించిన రిజిస్టర్ లని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమైన జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయునిగా మారి విద్యార్థులకు స్ఫూర్తిప్రదమైన బోధన చేశారు. అనంతరం క్లాస్ రూంలకు వెళ్లి విద్యార్థులతో పలు అంశాల పైన



మాట్లాడారు. అందరికి యూనిఫామ్స్, నోట్ బుక్స్ వచ్చాయా, మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని, అలాగే ఫుడ్ కమిటీ లో ఉన్న విద్యార్థులతో ప్రత్యేకంగా... భోజనం నాణ్యత గురించి ఆరా తీశారు. 9వ, 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించి వంద శాతం అందరూ హైఎస్ట్ మార్క్ లు వచ్చేలా కృషి చేయాలన్నరు. ఏ ఏ విద్యార్థులు ఏ సబ్జెక్ట్ ల్లో వీక్ గా ఉన్నారో ఒక్కో విద్యార్థి ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వీక్ ఉన్న సబ్జెక్ట్ లను ఉపాధ్యాయులు రివిజన్ చేయాలన్నారు. ప్రతీ రోజూ విద్యార్థులు పాఠశాలకి వచ్చేలా మానటరింగ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహారీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు




గీసుగొండ జులై 24 మేజర్ న్యూస్ (సూర్య)బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి,సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గీసుగొండ మండలంలోని కోనయమాకుల స్టేజీ వద్ద మండల పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేటీఆర్ కేక్ కట్ చేసి,స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం మాజీ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాష్ మాట్లాడుతూ ఉద్యమ నేత తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణకు భవిష్యత్ ఆశా కిరణం కేటీఆర్ అని కొనియాడారు.మండల బీ.ఆర్.ఎస్. పార్టీ యూత్ అధ్యక్షుడు శిరిసే శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేటీఆర్ జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఎంతో మంది అనాధాలకు సేవలందించారు అని,కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు లాడే సంతోష్,పసుల రాజేందర్,చిరంజీవి, బింరావు,దనుంజయ్ సరంగం, శ్రీను యూత్ నాయకులు అజార్,సల్ల రాజుకుమార్, మంద రాజేందర్, లెనిన్, అన్వేష్,ప్రసాద్,చంటి,రాజేశ్వర్ రావు,డొలే రమేష్,జహీర్,కాందరి గోపాల్, మార్గం రాజు, శంకర్ రావు,మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, మాజీ సర్పంచులు,మండల యూత్ నాయకులు,బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకుపెండింగ్ లో ఉన్న వేతనాలువెంటనే చెల్లించాలి

### మండల కంప్యూటర్ ఆపరేటర్లు పెండింగ్ బిల్లులసమస్యలతో కూడిన వినతి పత్రం ఎంపిఓకి అందజేత



నెల్లికుదురు జూలై 24 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని మండల కంప్యూటర్ ఆపరేటర్లు అన్నారు.గురువారం మండల కేంద్రంలోనిఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓ పద్మకుపెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరంవారు మాట్లాడుతూపంచాయతి కంప్యూటర్ ఆపరేటర్ల మైన మాకు నెలసరి వేతనం22,750 పొందేవారిమని,కానీఇటీవలె రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ వేతనాలు చెల్లించే క్రమంలో మా వేతనాలను 19500చెల్లించడంతో నష్టాలు పడవలసివస్తుందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 22750 నెలసరి వేతనాన్ని చెల్లించాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.2015 సంవత్సరం నుండికంప్యూటర్ ఆపరేటర్లుపని చేస్తున్నప్పటికీ ఇంతవరకు ఎటువంటి ఉద్యోగ భద్రత కల్పించలేదనికాబట్టి హెచ్ఆర్ పాలసీని వెంటనే అమలు అయ్యే విధంగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**పిఏసిఎస్, ఎరువుల దుకాణలు, మహిళా శక్తి కుట్టుకేంద్రం, చిల్డ్రన్స్ పార్క్, హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ**

**రైతులతో మాటామంతి**

**జిల్లాలో సరిపడా యూరియా అందుబాటులో ఉంది**

**యూరియాను బ్లాక్ లో అమ్మితే కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





కాటారం, జూలై 24, మేజర్ సూర్య న్యూస్: భూపాల్ పల్లి జిల్లా కాటారం మండలంలో జిల్లా కలెక్టర్ గురువారం మహాత్మ జ్యోతి బాపులే గురుకుల పాఠశాల, పిఏసిఎస్ కార్యాలయం, జీవనజ్యోతి మండల సమైక్య మహిళా శక్తి కొట్టు కేంద్రం, చిల్డ్రన్స్ పార్కు, ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో 9వ తరగతి గది, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, నాణ్యత, లేని సరుకులు వాపసు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని , కూరగాయలు ఓపెన్ గా ఉంచకుండా కప్పి ఉంచాలని సూచించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను ఏ సబ్జెక్టు చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. లెక్కలు పీరియడ్ జరుగుతుందని విద్యార్థులు తెలుపగా లెక్కలతో పాటు అన్ని సబ్జెక్టులలో ముందంజలో ఉండాలని సూచించారు. విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు నిర్వహించి ముందంజలో ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు.ఆహార విషయంలో నాణ్యత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని సూచించారు.గారేపల్లిలో నహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణం, లక్ష్మి గణపతి, శ్రీ రాజ రాజేశ్వరి ఎరువుల, విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని రైతులు అపోహాలు పడొద్దని సూచించారు. ధరలు పట్టిక పరిశీలించారు. ఆధార్ నమోదు చేయాలని, విధిగా కొనుగోలు చేసిన వారికి రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించినా, బ్లాక్ మార్కెట్ కు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రద్దీ ఉంటే స్లిప్పులు జారీ చేసి క్రమపద్ధతిలో ఎరువులు ఇవ్వాలని, ఎక్కువ సేపు రైతులు నిరీక్షించకుండా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించారు. పాస్ బుక్ లేని రైతులకు ఆదార్ కార్డు నమోదు ద్వారా ఎరువులు ఇవ్వాలని సూచించారు.జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని పరిశీలించి మహిళలతో మాట్లాడారు రోజుకు ఎన్ని జతలు. కుడుతున్నారని, నెలకు ఎంత ఆదాయం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. బట్టలు కుట్టుటలో మహిళలకు మెళకువలు నేర్పేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని డిఆర్డీఓకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్స్ తో పాటు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతరం కుట్టు పనులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.చిల్డ్రన్స్ పార్కు పరిశీలించిన జిల్లా కలెక్టర్ చిన్నారులు ఆదుకునేందుకు ఆట వస్తువులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే మంత్రి శ్రీధర్ బాబు చిన్నారుల పార్కును ప్రారభించి ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో బ్లాక్ ప్లాంటేషన్ చేపెట్టేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాలలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వ్యవసాయ అధికారి బాబు, డీఈఓ రాజేందర్, తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ బాబు, వ్యవసాయ శాఖ ఈడీఏ శ్రీపాల్, ఎంపీవో వీరస్వామి, ఏఓ పూర్ణిమ, పిఏసిఎస్ సీఈవో సతీష్, తదితరులు. పాల్గొన్నారు.



## భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై**

**అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి ఆర్డీవోలు,**

**తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం**

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 24, మేజర్ న్యూస్ సూర్య: భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి హనుమకొండ, పరకాల ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాలకు సంబంధించి భూభారతి దరఖాస్తుల డేటా ఎంట్రీ, నోటీసుల తయారీ, జారీ సంబంధించిన వివరాలను తహసీల్దార్లు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులకు ఆన్లైన్ లో నోటీసులు తయారు చేసి అందించాలన్నారు. భూభారతి దరఖాస్తులు వంద శాతం డేటా ఎంట్రీ పూర్తి కావాలన్నారు. గ్రామాల వారిగా వచ్చిన దరఖాస్తులకు సంబంధించి నోటీసులు జారీ చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. డేటా ఎంట్రీ కి తగిన సిబ్బందిని కేటాయించాలని తహసీల్దార్లకు సూచించారు. రెవెన్యూ గ్రామాల వారిగా డేటా ఎంట్రీ చేయాలన్నారు. భూభారతి దరఖాస్తుల డేటా ఎంట్రీ, నోటీసుల తయారీ, నోటీసుల జారీ, తదితర అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్లకు కలెక్టర్, అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలి

**విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు**

**జిల్లా లో సరిపడా విత్తనాలు, ఎరువులు పురుగు మందులు ఉన్నాయి**

**రైతులు ఆందోళన చెందవద్దు: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ఏటూరునాగారం జులై 24 మేజర్ న్యూస్ సూర్య: ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరిపోను విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. గురువారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయిన గ్రామం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఎరువుల విక్రయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులు, లైసెన్స్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని పిఏసిఎస్ ఇబ్బందికి సూచించారు. ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ వేణుగోపాల్, పి ఎస్ సి ఎస్ సీఈఓ గౌరి, ఏ ఈ ఓ రాజు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





## అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులకు

# పౌష్టికాహారం అందించాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్యప్రతినిధి, జూలై 24, మేజర్ న్యూస్ సూర్య: అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖకు అనుబంధంగా ఉన్న బాల రక్షా భవన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖి వన్ స్టాప్ సెంటర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, చైల్ హెల్ప్ లైన్ - 1098, పరకాల, భీమదేవరపల్లి, హనుమకొండ ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్లతో శాఖా పరమైన అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ సంస్థలు ముఖ్యంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడి కేంద్ర లబ్ధిదారులకు అందించే సేవలు ప్రణాళిక ప్రకారం అందించాలన్నారు. గర్భిణులు ఎంత బరువు ఉన్నారు, ఎంత రక్త శాతం పెరుగుతున్నారనే వివరాలను నమోదు చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు తరచుగా వస్తున్నారా లేదా అనే వివరాలతో పాటు క్షేత్ర స్థాయిలో విచారించి ఆ వివరాలను అందజేయాలని పేర్కొన్నారు. పలు అంశాలలో తక్కువగా అంగన్వాడి కేంద్రాలను సిడిపివోలు సందర్శించి వాటి బలోపేతానికి చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల సంఖ్య పెరగాలని పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారుల సంఖ్య, ప్రభుత్వ పాఠశాలలకు, ప్రైవేటు పాఠశాలలకు ఎంతమంది వెళ్తున్నారనే వివరాలను నమోదు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను లోప పోషణ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాలల పరిరక్షణ విభాగం, శిశు గృహకు సంబంధించిన అవసరాలను అడిగి తెలుసుకొని సత్వర చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి, సిడిపివోలు విశ్వజ, స్వాతి, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ టి సుమలత, పర్యవేక్షణ అధికారులు బి, భాగ్యలక్ష్మి,కళ్యాణి, సరిత, సూపర్వైజర్లు అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



### భూభారతిదరఖాస్తులను

## వేగవంతంగా పరిష్కారించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, జూలై 24, మేజర్ న్యూస్ సూర్య: భూ భారతి రెవిన్యూ సదస్సు లో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తహసీల్దార్ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో మండల తహసీల్దార్ లతో భూ భారతి, రెవిన్యూ సదస్సు లో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. భూభారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా విభజిస్తూ సత్వరమే వాటిని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. అన్ని మాడ్యూల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాలన్నారు. అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీవో లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , కలెక్టరేట్ ఏఓ విశ్వ ప్రసాద్, తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ఫర్టిలైజర్ షాపులు, సిహెచ్సి,కేజీవీబీలను సందర్శించిన కలెక్టర్

యూరియా కొరత లేదు

అమ్మకాల వివరాలు స్పష్టంగా ఉండాలి

ఎకరాలను బట్టి యూరియా అమ్మాలి

రిజిస్టర్ లు అప్ డేట్ ఉండాలి

శానిటేషన్ మెరుగు పడాలి... ప్రతీ సబ్జెక్ట్ పైన శ్రద్ధ పెట్టాలి

విద్యార్థులు ఎక్కువ మార్కులు వచ్చేలా కష్ట పడాలి

జఫర్ గడ్, జూలై 24 మేజర్ న్యూస్ సూర్య: కృత్రిమ యూరియా కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాప్ లను,సిహెచ్సి ని,కేజీబీవీని సందర్శించారు. .. వెంకటేశ్వర, ఆగ్రోస్ రైతు కేంద్రంలోని యూరియా అమ్మకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజనగామ జిల్లాలో యురియా స్టాక్ 3560 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని... సరిపడా బఫర్ స్టాక్ కూడా మార్క్ ఫెడ్ గోదాములలో ఉన్నాయని.. రైతులకు ఏదైనా సమస్యలు ఎదురయితే కంట్రోల్ రూమ్ నెంబర్ కు 8977745512 సంప్రదించవచ్చాన్నారు జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామంలో అక్రమ యూరియా కొరత సృష్టించకుండా అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు అనంతరం సిహెచ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి వైద్యుల అటెండెన్స్, ఓపి,ల్యాబ్ టెస్ట్, ఈ డి డి రిజిస్టర్ లను పరిశీలించారు రిజిస్టర్ లో ఉన్న వైద్యుల, సిబ్బంది పేర్లను ఒక్కొక్కటి చదువుతూ ఎవరెవరు డ్యూటీకి వచ్చారు, ఎవరెవరు లీవ్ పెట్టారు అని తెలుసుకున్నారు ఈరోజు ఎంతమంది ఓపి పేషెంట్లు వచ్చారు, ఎంతమందికి టెస్టులు చేశారు, ఎవరైనా జ్వరంతో బాధ పడుతున్నట్టు



గుర్తించారా, టీవీ ముక్త్ భారత్ అభియాన్ కింద ఎంతమందిని స్క్రీనింగ్ చేశారు అని మెడికల్ అధికారిని ని అడిగి తెలుసుకున్నారు టెస్ట్ లకి రక్తం



నమూనా ఇచ్చి వెళ్లిన ఓపి పేషంట్ కి వైద్య సిబ్బంది తో కలెక్టర్ ఫోన్ చేపించి.. టెస్ట్ రిజల్ట్ వచ్చిందా, ఏమని వచ్చింది అని తదితర సమాచారాన్ని అడిగించి తెలుసుకున్నారు. గర్భిణీలకు సంబంధించి మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంతమంది గర్భిణీలను పరీక్షించారు, అందులో ఎంతమందికి డెలివరీ అయింది, ఎక్కడయ్యింది,ప్రైవేట్ లో ఎంత మంది డెలివరీ చేపించుకున్నారు,ఎందుకు వారు ప్రవేట్ కి వెళ్లాల్సి వచ్చింది అని అడిగి తెలుసుకున్నారుడెలివరీ కి దగ్గరగా ఉన్న గర్భిణీలతో ఇప్పటివరకు ఎంతమందితో మాట్లాడారు ఏమని అవగాహన కల్పించారు,దానికి సంబంధించిన రిజిస్టర్ ఏది అని కలెక్టర్ ఆరా తీశారు .ప్రతి రిజిస్టర్ అప్డేట్ గా ఉండాలని మళ్లీ సందర్శనకు వచ్చే సమయానికి రిజిస్టర్లు పక్కా వివరాలతో ఉండాలన్నారు డయాలసిస్ విభాగంలోకి వెళ్లి రోజు ఎంత మందికి సేవలు అందిస్తున్నారు..పేషంట్ లు ఎక్కడినుండి వస్తున్నారు.. అని అడిగి... డయాలసిస్ సేవలు ఎక్కువమంది పేషెంట్లకు అందేలా చూడాలన్నారు. అప్పుడే చదువు మీద శ్రద్ధ పెట్టి పదో తరగతి పరీక్షలకు ప్రిపేర్ అవ్వడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కరుణాకర్ రెడ్డి, విద్య, వైద్య అధికారులు పాల్గొన్నారు.



# జనగామ లో వికసించిన బ్రహ్మ కమలం పువ్వు

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి,జులై 24, మేజర్ న్యూ సూర్య: జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ కాలనీ లోని రామగిరి శ్రీనివాసులు రమాదేవి దంపతుల ఇంటి తోటలో వికసించిన బ్రహ్మ కమలం పువ్వు.ఇది తెలిసిన చుట్టుపక్కల వారు గుంపులు గుంపులుగా వచ్చి దర్శనం చేసుకొని వెళ్తున్నారు.హిమాలయాల్లో మాత్రమే కనిపించే ఈ పుష్పం, అదృష్టం కొద్ది మా ప్రాంతంలో పూసింది అని, దండంపెట్టుకోని వెళ్తున్నారు.కొంతమంది బ్రహ్మ కమలాన్ని లక్ష్మీదేవి మరియు సరస్వతీ దేవికి నివాసంగా భావిస్తారు.బ్రహ్మ కమలం మొక్కను ఇంట్లో పెంచడం కూడా అదృష్టంగా భావిస్తారు.ఈ పువ్వుని దర్శించుకోవడం కూడా శుభప్రదంగా భావిస్తారు హిందూ పురాణాల ప్రకారం, ఈ పువ్వు సృష్టికర్త బ్రహ్మ దేవునితో సంబంధం కలిగి ఉంది. బ్రహ్మ దేవుడు ఈ పువ్వుపై ధ్యానం చేశాడని నమ్ముతారు.ఈ ది రాత్రి మాత్రమే పూసే పువ్వు పూసిన 8 బ్రహ్మ కమలం పువ్వులను మాలగా అల్లి శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో స్వామివారికి వేయడం జరిగింది.

## ఘనంగా కేటీ రామారావు పుట్టినరోజు వేడుకలు



జేడీ మల్లంపల్లి, జులై 24( మేజర్ న్యూస్ సూర్య ) బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని మల్లంపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి, బాణాసంచాలు పేలుస్తు ఘనంగా నిర్వహించారు..పాలెపు శ్రీనివాస్ మాట్లాడుతు కార్యకర్తల తరుపున పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపుతు పార్టీ కార్యకర్తలకు ఎపుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి టౌన్ అధ్యక్షులు చీదర సంతోష్, మాజీ ఎంపిటిసి మాచర్ల ప్రభాకర్, జన్ను శ్రీనివాస్, భూపాల్ నగర్ ఎంపిటిసి ఊర విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు నారోజు హరినాథ్, ములుగు జిల్లా యూత్ అధికార ప్రతినిధి రేణుగుంట్ల సురేష్, మండల యూత్ అధ్యక్షుడు రాజు యాదవ్, యూత్ నాయకులు చోట మియా, మంద కొమ్మలు, మల్లారెడ్డి, శ్రీను నత్తి రమేష్, దేవనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు సలుగు కుమారస్వామి సీనియర్ సీనియర్ నాయకులు పొర్ల ఐలయ్య, సీనియర్ నాయకులు భూక్య దేవేందర్, శివ తండా మాజీ సర్పంచ్ పవన్ కుమార్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి మద్దునూరు తండ సీనియర్ నాయకులు అనిల్ నాయక్, గౌస్ పల్లె సీనియర్ నాయకులు చింతనొప్పుల రగు, ఉప్పుల రవి,పసుల కార్తిక్, మార్త రవి వైనాల ప్రకాష్, గుర్రాల కృష్ణారెడ్డి, భైరవేణి రాజు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



నెక్కొండ జూలై 24: ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీసు అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం నెక్కొండ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధిం చిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది'' అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ,నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ మహేందర్ పాల్గొన్నారు.





# డిస్నీల్యాండ్ లో మాక్ పోలింగ్

దామెర సూర్య(మేజర్ న్యూస్): గురువారం రోజున మండలంలోని ఒగ్లాపూర్ లో గల డిస్నీల్యాండ్ –ఇ – టెక్నో స్కూల్ లో ఎంతో ఘనంగా మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగినది. విద్యార్థుల అవగాహన కొరకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పాఠశాలలోని మొత్తం 850 విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా, క్రమశిక్షణతో బారులు తీరి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. విద్యార్థిని విద్యార్థుల పీపుల్స్ లీడర్ పదవి కోసం రెండు విభాగాల్లో ఆరుగురి చొప్పున డిప్యూటీ స్కూల్ లీడర్ కోసా ఐదుగురు విద్యార్థిని,విద్యార్థులు పోటీలో నిలబడగా, ఇదే రోజు మధ్యాహ్నం ఎంతో ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల కౌంటింగ్ లో బాయ్స్ స్కూల్ పీపుల్స్ లీడర్ గా బి.హృతిక్, మధు తరగతిపై 67 ఓట్ల అధిక్యతతో విజయాన్ని బి.మధు పదవ తరగతిలు పీపుల్స్ లీడర్ విభాగంలో విజయం సాధించారు. డిప్యూటీ స్కూల్ పీపుల్స్ లీడర్ విభాగంలో డి.రామ్ చరణ్,ఇ.చరణి 9వ తరగతి జరిగినది. గర్ల్ డిప్యూటీ స్కూల్ పుపిల్ లీడర్ పదవికి ఇ.చరణి 9వ తరగతి గెలుపొందారు. విజేతలకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు తోటి విద్యార్థిని విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులచే పాఠశాల ముఖ్య సలహాదారులు డి.మల్లయ్య, డి.సదయ్య,బి.లక్ష్మీనివాసం కరస్పాండెంట్ శోభారాణి, డైరెక్టర్స్ డి.రాకేష్ భాను, డి.దినేష్ చందర్ విద్యార్థుల కరతాల ధ్వనుల మధ్య ఎంతో అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో విలువ ఉంటుందని ప్రతి భారతీయుడు నీతి నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అప్పుడే ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని భవిష్యత్తులో విద్యార్థులు రాజకీయ రంగంలోకి వచ్చి మంచి మంచి పదవులను పొంది దేశాభివృద్ధికి పాటుపడాలని అన్నారు.





అలాగే ఈకార్యక్రమంలో సోషల్ ఉపాధ్యాయులు రతన్ సింగ్,రాజ్ కుమార్, పాషా, విజయ్ కుమార్, సురేందర్ లు పాల్గొని విజయవంతం చేసినందుకు పాఠశాల యాజమాన్యం వారిని అభినందించడం జరిగినది.

# పోడు భూముల కోసం పురుగుల మందు తాగిన గిరిజన మహిళలు

**పోడు భూమి సాగు చెయ్యనీయకుండా అడ్డుకున్న అటవీ అధికారులు**

**మా భూమి మాకే కావాలని పురుగుల మందు తాగిన గిరిజన మహిళలు**

**అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలింపు**



ఇనుగుర్తి, జూలై 24, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని రాము తండాకు చెందిన గిరిజనులు ఇనుగుర్తి నార్త్ బీట్ లోని 1143 కంపార్ట్మెంట్ నెంబర్ లో పోడు భూమిని సాగు చేయడానికి ప్రయత్నించగా అటవీ అధికారులు అడ్డుకోవడంతో రాము తండాకు చెందిన గిరిజన మహిళలు జర్పుల అచ్చుమ్మ,లకావత్ లాలి పురుగు మందు తగగా అంబులెన్స్ లో ఆసుపత్రి తరలించారు.గత 25 సంవత్సరాల నుండి పోడు భూమి కోసం పోరటం సాగుతుందని సుమారు 40 ఎకరాల పోడు భూములపై దాదాపు 40 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని తండా వాసులు అన్నారు.ప్రతి సంవత్సరం అటవీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇప్పటికి మాపై అనేక కేసులు ఉన్నాయంటు పోడు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు జారీ చేసినప్పటికీ రాము తండాకు సంబంధించిన దరఖాస్తులను అటవీ అధికారులు తిరస్కరించారని అదే ఇతర గ్రామస్థులు కొత్తగా పోడుచేసిన,రాత్రికి రాత్రే చెట్లను యంత్రాలతో తొలగించిన అటవీ అధికారులు సహకరిస్తున్నారని కేవలం రాము తండా గిరిజన పోడు రైతుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని పోడు రైతులు ఆరోపిస్తున్నారు.

### కొత్తగా పోడు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### విజయ లక్ష్మి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్



కొత్తగా పోడు చేస్తే సహించేది లేదు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.1143 కంపార్ట్మెంట్ నెంబర్ లో 2023 ఇపి ప్లాంటేషన్ లో 1.82 హెక్టార్లలో నేరేడు చట్లను నరికి పోడు చేయడానికి ప్రయత్నించగా అప్పటి అధికారులు 13మందిపై కేసులు నమోదు చేశారు.తిరిగి అదే భూమిలో పోడు చేయడానికి చెట్లను నరికివేస్తుండగా అడ్డుకున్నాం.1143 కంపార్ట్మెంట్ నెంబర్ లో 10.00 హెక్టార్ల భూమి అటవీ శాఖ ఆధినంలో ఉంది.అది ముమ్మాటికీ అటవీ భూమి.

# ఉపాధ్యాయ విద్యారంగ పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్**

నెక్కొండ,జూలై 24 మేజర్ న్యూస్(సూర్య): ఉపాధ్యాయ విద్యా రంగంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాటం కమిటీ నెక్కొండ మండల శాఖ డిమాండ్ చేసింది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పరిష్కారానికి దశల వారి పోరాట కార్యక్రమం లో భాగంగా తహసీల్దారుల ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం అందించే కార్యక్రమాన్ని చేపట్టారు.యూఎస్పీసి నెక్కొండ మండల బాధ్యులు జాన్ నాయక్ ,బాలాజీ నాయక్ , పాక శ్రీనివాస్ ,దాసరి కుమారస్వామి, యాదగిరి తదితరులు పాల్గొని మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా యూఎస్పీసీ స్టీరింగ్ కమిటీ మండల అధ్యక్షులు జాన్ నాయక్ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు గురైన విద్యా రంగం ఉపాధ్యాయ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆశించామనీ ,కొత్త రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు గడిచిన పరిస్థితి గమనిస్తే ప్రభుత్వ విద్యారంగాా మరింత నిర్వీర్యం అవుతున్న పరిస్థితి కనిపిస్తోంద న్నారు.గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో విద్య నిర్లక్ష్యానికి గురి చేయబడిందనీ, గత ప్రభుత్వం కావాలనే విద్యారంగాన్ని విధ్వాసానికి గురిచేసిందన్నారు. ప్రభుత్వ విద్యా రంగంలో బడ్జెట్ కేటాయింపులు తగ్గించి ఉపాధ్యాయుల సమస్య పట్ల నిర్లక్ష్యల ధోరణి అవలాబించిందన్నారు. ప్రశ్నించిన వారిపై నియంతృత్త ధోరణితో కేసులు పెట్టి ,కోర్టుల చుట్టూ తిప్పి,మరోవైపు ఉద్యోగ ఉపాధ్యాయ హక్కుల కోసం పోరాడిన సంఘాలను అదిరించి బెదిరించి వారికి అనుకూలంగా మార్చుకున్నదన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచినా దీర్ఘకాలంగా పెండింగ్ లో. ఉన్న బదిలీలు, పదోన్నతులు ,నూతన ఉపాధ్యాయుల నియమాకం చేపట్టలేదన్నారు.ఈ ప్రభుత్వం కొంత సానుకూల పరిస్థితులు కల్పించిందనీ ,అయినప్పటికీ ఇంకా ఉపాధ్యాయులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించడంలో మాత్రం ఈ ప్రభుత్వం జాప్యాన్ని ప్రదర్శిస్తూ మీనమేషాలు లెక్కిస్తున్నదన్నారు.విద్యా రంగంలో గత ప్రభుత్వా అనుసరించిన విధ్వంసక విధానాలనే కొంత రూట్ మార్చి ఈ ప్రభుత్వం కొనసాగిస్తున్నదనీ ధ్వజమెత్తారు .ప్రజలందరికీ అందుబాటులో ఉండే జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకుండా కొత్త కొత్త పేర్లతో నూతన పాఠశాలలను ప్రారంభించాలని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను , ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేయడమే తప్ప వేరే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచడం ద్వారా పాఠశాలలను బలోపేతం చేయవచ్చన్నారు .కేవలం శిక్షణలు సమావేశాలు ఆన్లైన్ రిపోర్టులతో కాలం వెళ్లదీస్తూ, కొత్త కొత్త పద్ధతులను ప్రవేశపెడుతూ, విద్యాబోధన జరగకుండా నిరంతరం ఏదో ఒక కొత్త కొత్త పద్ధతులను ప్రవేశ పెడుతూ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడంలో తాను అదే పాత వరవడి కొనసాగిస్తున్నదన్నారం. ఈ విధానాలు మానుకొని విద్యారంగాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ముఖ్యమంత్రిపై ఉన్నదన్నారు. యుఎస్పిసి స్టీరింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి పాక శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ వర్గానికి ఆశాజనకంగా 26 సంఘాలతో టీ జాక్ ఏర్పడిందనీ ,అక్టోబర్ 2024 నుండి నేటి వరకు పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి రెండు సార్లు ఉద్యమ కార్యచరణ ప్రకటించామన్నారు. ముఖ్యమంత్రి సమావేశం హామీలతో వాయిదా పడిందనీ,సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని క్యాడర్ల బదిలీలు పదోన్నతుల షెడ్యూలు తక్షణమే విడుదల చేయాలని కోరారు.



## వర్షాల నేపథ్యంలో జాగ్రత్త లు పాటించండి

### ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జూలై 24, మేజర్ న్యూస్ (సూర్య) ప్రతినిధి, : జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేప థ్యంలో అత్యవసర పరిస్థితు లు ఎదురైన వెంటనే స్పందిం చేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు .భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవ డం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్కు 9052308621 సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలు తక్షణమే తెలియజేసి అధికారులు వెంటనే చర్యలు తీసుకునే విధంగా సహకరించాలన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొండేటి



వర్ధన్నపేట జులై 24 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట మండల కేంద్రంలో వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలను వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పరమర్శించారు. గురువారం వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన కాంజర్ల మధు (గ్యాస్ వెల్డింగ్ ) సతీమణి కాంజర్ల నాగమణి అనారోగ్యం తో ఇటీవల మరణించారు వర్ధన్నపేట మండలం లోని 3 వ వార్డు కు చెందిన కొండేటి రాజు భాస్కర్ల తల్లి కొండేటి వినోద అనారోగ్యంతో మరణించడంతో గురువారం వారి నివాసాలకు వెళ్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు వెంట బిజెపి జిల్లా కార్యదర్శి మైస రాము, నాయకులు మల్లెపాక అనిల్ కుమార్, మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, తదితరులు ఉన్నారు.

## పాలెం ప్రాజెక్టు ప్రధాన కాలువకు గండి పడే ప్రమాదం



వెంకటాపురం, నూగూరు జులై24, సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లావెంకటాపురం మండలం పాలెం ప్రాజెక్టు ప్రధాన కాలువకు, బొల్లారం గ్రామం వద్ద కాలువకు పెద్ద బుంగ పడి గంట గంటకు బుంగ పెరుగుతూ నీరు బయటకు పోతున్నది. బొల్లారం గ్రామ ఆదివాసి రైతులు రంధ్రంకు ఇసుక బస్తాలు వేసి నీరు పెరిగి బుంగ పెరుగుతూ స్పీడ్ గా నీరు బయటకు వెళ్ళిపోతున్నది. దీంతో మట్టికూలి భారీ గండి పడే అవకాశం ఉందని బొల్లారం రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పాలెం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులకు, ప్రాజెక్టు లస్కర్ కు తెలియపరిచిన పట్టించుకోవటం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 10 వేల ఎకరాలకు సాగునీరు అందించే పాలెం ప్రాజెక్టు ప్రధాన కాలువ గండి పడే ప్రమాదం ఉందని, వెంటనే అధికారులు స్పందించి గండి పడకుండా రంధ్రం పూడ్చే చర్యలు తీసుకోవాలని, పాలెం ప్రాజెక్ట్ ఆయకట్టు రైతాంగం బొల్లారంలో రైతులు ములుగు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# యూరియా కొరత లేదు

**యూరియా జిల్లా లో సరిపడా అందుబాటులో ఉంది**

**ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**







నల్లబెల్లి, జూలై 24, మేజర్ న్యూస్ సూర్య: యూరియా జిల్లాలో సరిపడా అందుబాటులో ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాలో యూరియా పంపిణీ , మిడ్డెమిల్స్ లో పిల్లలకు మేను ప్రకారంగా పౌష్టిక ఆహారాన్ని అంది స్తున్నారా లేదా అనే దానిపై నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ పిఎసిఎస్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,రుద్రాగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోల్లోని పల్లె లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నల్లబెల్లి మండలంలో అదనంగా పిఎసిఎస్ సెంటర్లు ప్రారంభించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు గుండ్లపహాడ్ లో ప్రారంభించిన సెంటరు ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ యూరియాను ఎకరానికి ఒక బస్తా మాత్రమే వేయాలని, ఎక్కువగా యూరియా వేసినట్లు అయితే యూరియా నత్రజని శాతం తగ్గుతుందని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేతలు మీరు పండించే పంటలలో మెలుకువలు చెప్పుటకు ప్రతి శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారని పేర్కొన్నారు. రైతులకు సరిపడ యూరియా అందుబాటులో ఉందని, ఎవరు ఆధైర్య పడకూడదని , యూరియా ఎక్కువగా నిలువలు ఉండకూడదని తెలిపారు. ఇంట్లో నిలువ చేయడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయని , అదే కాకుండా యూరియా నత్రజని శాతం తగ్గి పోతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం నల్లబెల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,తో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించుటలో ప్రభుత్వ పాఠశాలల పని తీరు పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా తనికి చేశారు. గుండ్లపహాడ్ ప్రైమరీ స్కూల్ పరిశీలించి వర్షాకాలంలో శుభ్రత పరిశుభ్రత పాటించాల్సిందిగా పిల్లలకు సూచించారు. రుద్రాగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ క్లాస్ రూమ్ లను , కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించారు. అక్కడి విద్యార్థుల విద్య బోధన ఎలా ఉంది అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పిల్లల మేధా శక్తిని పరిశీలించుటకై హిందీ, తెలుగు, ఇంగ్లీష్ ను పిల్లలతో చదివింది వారి ప్రజ్ఞను గుర్తించి వారికి కంపాస్ బాక్స్ ను గిఫ్ట్ గా అందించారు. అందుకు పిల్లలు జిల్లా కలెక్టర్ గారికి థాంక్స్ చెప్పగా పిల్లల్లోని ఆనందాన్ని చూసి ఇలాగే గుడ్ మారక్స్ తెచ్చుకుంటే మీకు మంచి మంచి గిఫట్స్ వస్తాయని పిల్లల్లో ఉత్సాహాన్ని నింపారు. పిల్లల చదువు లో నాణ్యతా ప్రమాణాలను పెంపొందించేలా ఏ ఐ డిజిటల్ క్లాసుల ద్వారా నాణ్యమైన విద్య బోధన అందించాలని ప్రధానోపాధ్యాయులకు, టీచర్లకు పలు సలహాలు సూచనలు అందించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, నల్లబెల్లి తహసిల్దార్ కృష్ణ , మండల వ్యవసాయ అధికారి బి రజిత, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల పరిషత్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 24, మేజర్ న్యూస్ సూర్య: ప్రజలందరు రోడ్ భద్రత నియమాలని పాటించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. రోడ్ సేఫ్టీ పైన గురువారం డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ లతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ శాఖలకు చెందిన అధికారులతో ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. వాహనదారులు బైక్ వెళ్లినప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ రూట్లో ప్రయాణించ రాదన్నారు. గ్రామాల లలో మూల మలుపుల వద్ద రోడ్ క్లియర్ గా కనపడేలా చూడాలని తెలిపారు.అవసరమైన చోట సైన్, కాషన్ బోర్డ్స్, లైటింగ్ పెట్టాలని పేర్కొన్నారు. గతంలో మీటింగ్ జరిగిన నాటి నుండి నేటి వరకు రోడ్ ప్రమాదాలు చాలా వరకు తగ్గాయని అస్సలు జరగకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంగా పని చేయాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడపాలని, లేకుంటే లైసెన్స్లను రద్దు చేయడమే కాకుండా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున మరింత ఫోకస్ పెట్టాలన్నారు. లో లెవల్ , కాజ్ వే ల వద్ద, ఎప్పటికప్పుడు మానటరింగ్ చేయాలన్నారు .వర్షాలు పడినప్పుడుగత మూడు సంవత్సరాలలో ఎక్కువగా ఎక్కడ ప్రమాదాలు జరిగాయో తెలుసుకొని అక్కడ మరిన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏమైన సంఘటనలు జరిగితే వెంటనే సమాచారం అందించేలా యువత కు అవగాహన కల్పించాలన్నారు. సమావేశం లో పోలీస్, ఆర్టీఏ, ఎక్సైజ్, ఆర్ అండ్ బి, పి ఆర్,రెవిన్యూ, నేషనల్ హై వే కి సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత గా ఉండాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ఆరెపల్లిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను**

**ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**







హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 24, మేజర్ న్యూస్ సూర్య: హాస్టల్ విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం ఆరెపల్లిలోని గిరిజన ఆశ్రమ గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. తరగతులు సందర్శన సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడగా తమకు మరికొన్ని పాఠ్య పుస్తకాలు రావాల్సి ఉందని విద్యార్థులు చెప్పడంతో వెంటనే పాఠ్య పుస్తకాలు అందించాలని ఎంఈవో ను ఆదేశించారు. మెనూ ఎలా ఉంటుందని విద్యార్థులను కలెక్టర్ అడిగారు. స్టోర్ రూంలో ఉన్న నిత్యావసరాలను తనిఖీ చేశారు. పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. భోజనశాలలో విద్యార్థులకు వండిన అన్నం, కూరలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్టోర్ రూమ్ లో సరిపోను నిత్యావసరాలను అందుబాటులో ఉంచాలన్నారు. కూరగాయలను ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని, విద్యార్థులకు అందించే భోజన పదార్థాలు తాజాగా, వేడిగా, రుచికరంగా ఉండాలని వార్డెన్ ను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, అప్ర మత్తంగా ఉండాలని ఏఎన్ఎం ను ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థు లకు భోజనం అందించాలని తెలిపారు. కలెక్టర్ వెంట గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ, దామెర ఎంపీడీవో కల్పన, ఏటిడివో రూపాదేవి, ఏవో నాగ సాగర్, ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, వార్డెన్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరాలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేక పూజలు



కాళేశ్వరం జులై 24 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి హెచ్. రమేష్ బాబు దర్శించుకున్నారు. వారికి అర్చకులు మర్యాద పూర్వక పూర్ణకుంభ స్వాగతం పలికి.స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు..అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించి అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానార్చకులు పనకంటి నగేష్ , అర్చకులు గట్టు రాము పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను పట్టుకున్న పోలీసులు

కాళేశ్వరం జులై 24 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద బుధవారం ఎస్సై తమ్మిషారెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మహారాష్ట్ర నుండి భూపాలపల్లికి రెండు బైక్ లపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవుటకు ప్రయత్నించగా పోలీసులు బైకులపై వెళ్తున్న ముగ్గురి వ్యక్తులను పట్టుకొని వారిని విచారించి బైకులు తనిఖీ చేయగా వారి వద్ద ఒక బ్యాగులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వారి వద్ద నుండి కిలోనర గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.వీరు భూపాలపల్లి లోని ఐటిఐ కాలేజీలో చదువుతున్నట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇద్దరు మట్ల అఖిల్ , రోడ్ల జశ్వంత్ , మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన కోరల్ల అంజని కుమార్ వీరిని కస్టడీలోకి తీసుకొని విచారించి కేసు నమోదు చేసి విచారణ అనంతరం గురువారం భూపాలపల్లి కోర్టు కు హాజరు పరచగా జ్యుడీషియల్ రిమాండ్ విధించడం జరిగింది.కావున యువత ఇలాంటి మాదకద్రవ్యాలకు బానిసలై వారి జీవితం నాశనం చేసుకోవద్దని, అంతే కాకుండా ఇలాంటి గంజాయి గుట్కా లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని ఈ సందర్భంగా కాళేశ్వరా ఎస్ఐ జి.తమాషా రెడ్డి తెలియజేయడం జరిగింది.

## భారీ వర్షానికి కూలిన ఇల్లు అధికారులు ఆదుకోవాలని వేడుకోలు



మల్హార్, జూలై 24 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఎడ్ల లక్ష్మి అనే వితంతు మహిళకు చెందిన ఇల్లు బుధవారం కురిసిన భారీ వర్షానికి కూలిపోయింది. నిరుపేదరాలైన ఎడ్ల లక్ష్మి గత 30 సంవత్సరాలుగా ఈ ఇంట్లోనే నివాసం ఉంటుంది. తనను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటుంది.

# షిర్డీ సాయిబాబా ఆలయంలో శిఖర కలశ స్థాపన మహోత్సవం

**27 న ఎడ్లపల్లిలో వైభవోపేతంగా ప్రతిష్ఠ**

**షిర్డీ నుండి హాజరుకానున్న శ్రీశ్రీశ్రీ స్వామి కాశికానంద్జీ మహారాజ్**

**ముఖ్య అతిథులుగా షిర్డీ సంస్థాన్ ట్రస్ట్ మాజీ సభ్యులు శ్రీ మహేంద్ర గణపతి రావు షెల్కే పాటిల్**

**శ్రీమతి శ్రీ సురేఖ మహేంద్ర షెల్కే పాటిల్**

**సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు**



మల్హార్, జూలై 23 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం ఎడ్లపల్లి గ్రామంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ఈ నెల 27న ఆదివారం రోజున శిఖర కలశ ప్రతిష్ఠాపనోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. శిఖర ప్రతిష్టాపన కార్యక్రమానికి షిర్డీ నుండి ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ స్వామి కాశికానంద్జీ మహారాజ్ హాజరై శిఖర కలశ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి





ముఖ్య అతిథులుగా షిర్డీ సంస్థాన్ ట్రస్ట్ మాజీ సభ్యులు శ్రీ మహేంద్ర గణపతి రావు షెల్కే పాటిల్, వారి సతీమణి శ్రీమతి సురేఖ మహేంద్ర షెల్కే పాటిల్ రానున్నారు. అనంతరం షిర్డీ నుండి వచ్చిన ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ స్వామి కాశికానంద్జీ మహారాజ్ ఆధ్వర్యంలో ఆ సాయినాధుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేయనున్నారు. శిఖర కలశ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి సాయిబాబా భక్తులు అధిక సంఖ్యలో తరలి రానుండడంతో గ్రామస్తులు, నిర్వాహకులు భక్తుల సౌకర్యాల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. శిఖర కలశ ప్రతిష్టాపన కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.



# స్థానిక సంస్థలలో విజయమే లక్ష్యంగా పనిచేయాలి



**బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం**

గోవిందరావుపేట, జులై 24 మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ప్రతి బిజెపి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం పిలుపునిచ్చారు. గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో గురువారం బీజేపీ మండల అధ్యక్షులు మార్క సతీష్ అధ్యక్షతన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో కార్యకర్త పనిచేయాలని కోరటం జరిగింది. అలాగే రాబోయే ఎన్నికల్లో ప్రతి స్థానం లో అభ్యర్థులను నిలబెట్టి ప్రధానమంత్రి నరేద్ర మోదీ గారు చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ గెలుపు కోసం కృషిచేయాలనీ కోరటం జరిగింది అలాగే మండలం లోని పార్టీ సీనియర్ నాయకులు. జిల్లా పదాదికారులు మండల పదాదికారులు సమనవ్యయంతో మెజారిటీ స్థానాల గెలుపే ద్యేయంగా పనిచేయాలని కోరటం జరిగింది. అలాగే కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇస్తున్న నిధులు. గ్రామాలలో చేస్తున్న అభివృద్ధి పనులను బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త ప్రజలకు వివరిస్తూ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుడి వలే పని చేయాలనీ కోరటం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి కర్ర సాంబశివుడు, స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారి జినుకల కృష్ణాకర్, రాష్ట్ర మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యులు చందా జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి భైరి అశోక్, సాంసోత్ రాజన్న నాయక్ గారు, మండల ఉపాధ్యక్షులు బొల్లంపల్లి మురళి, ఆకుల రవీందర్, పోలింగ్ బూత్ అధ్యక్షులు వంగాల సోమిరెడ్డి, యార్లగడ్డ నాగేశ్వరావుగారు, మధుసూదన్ రెడ్డి, కౌటం కిరణ్, శిభూషోరెన్, మల్లారెడ్డి, పాండు, సారయ్య, శ్రీనివాస్, మూల రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నీట మునిగిన ఇల్లు



వెంకటాపురంనూగూరు జులై 24 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని చొక్కాల గ్రామంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఐదు ఇండ్లు పూర్తిగా రెండు అడుగుల మేర నీటిలో మునిగిపోయిన పరిస్థితి ఏర్పడింది. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో దిక్కు తోచని స్థితిలో ఇళ్లల్లో ఉండే పరిస్థితి లేక రోడ్డుపై ఉండే పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ సంబంధిత స్థానిక వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎస్ఐ బాధ్యత తీసుకొని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ కి విషయం తెలియపరిచి సంబంధిత అధికారులు గ్రామపంచాయతీ సెక్రటరీలను తీసుకువెళ్లి వెంటనే వరద బాధిత ఇళ్లను సందర్శించి స్థానికులను విషయం అడిగి తెలుసుకోగా ఎడతెరిపి లేకుండా





కుంభవర్షం కురుస్తూనే ఉందని తెలియజేశారు. స్థానిక సెక్రటరీని ఉన్నతాధికారులు వివరణ అడగగా ఉదయాన్నే విషయం తెలుసుకొని జెసిపి తీసుకొని వచ్చి కాలువలు తీపించడానికి ప్రయత్నించగా కొంతమంది స్థానికులు మా ఇళ్ళ ముందు కాలువలు తీయకూడదని సహకరించలేదని అధికారులకు తెలియజేశారు. ఎస్ ఐ స్థానికలతో మాట్లాడి స్థానికులకు సర్ది చెప్పి సమస్య నీట మునిగిన ఇళ్ల వాళ్ళది కాదు అని మన అందరిదని వివరంగా స్థానికుల తో మాట్లాడి తక్షణమే జెసిపి సహాయంతో రెండువైపులా మూడు అడుగుల మేర కాలువలు తీసి వరద నీరుని తొలగించారు. సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి సమస్యను తక్షణమే పరిష్కరించి నందుకు గ్రామస్తులు ఎస్సై కొప్పుల తిరుపతిరావు కి ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సైలు సాయి కృష్ణ, తిరుపతి రెడ్డి, రామకృష్ణ ,ఎంపీఓ సురేష్ , మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్, విఆర్కే పురం సెక్రటరీ రాజేందర్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కెటిఆర్ జన్మదిన వేడుకలు



గణపురం రూరల్ జులై 24 మేజర్ న్యూస్ సూర్య:భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ను సందర్శించిన డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్



జఫర్ గడ్, జూలై 24 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మోడల్ స్కూల్ ని గురువారం తెలంగాణ మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ సందర్శించారు. అన్ని తరగతి గదులు తిరుగుతూ ఉపాధ్యాయుల బోధనను, విద్యార్థుల అభ్యసనను పరిశీలించారు. ఉపాధ్యాయుల పాఠ్యప్రణాళికలను అన్ని రకాల రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, బోధనాభ్యాసన గురించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు పలు సలహాలు సూచనలు చేశారు. రాబోయే వార్షిక పరీక్షల్లో 10వ తరగతి, ఇంటర్మీడియట్లో మరింత మెరుగైన ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ ని ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీకాంత్ మరియు ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా మోడల్ స్కూల్స్ నోడల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వేణుగోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గీసుగొండలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు

గీసుగొండ జులై 24 మేజర్ న్యూస్ (సూర్య): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి,సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గీసుగొండ మండలంలోని కోనయమాకుల స్టేజీ వద్ద మండల పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేటీఆర్ కేక్ కట్ చేసి,స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం మాజీ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాష్ మాట్లాడుతూ ఉద్యమ నేత తెలంగాణ అభివృద్ధి ప్రదాత కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణకు భవిష్యత్ ఆశా కిరణం కేటీఆర్ అని కొనియాడారు.మండల బీ.ఆర్.ఎస్. పార్టీ యూత్ అధ్యక్షుడు శిరిసే శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేటీఆర్ జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఎంతో మంది అనాధాలకు సేవలందించారు అని,కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని



ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామపార్టీ అధ్యక్షులు లాడే సంతోష్,పసుల రాజేందర్, చిరంజీవి, బింరావు, దనుంజయ్, సరంగం, శ్రీను యూత్ నాయకులు అజార్,సల్ల రాజుకుమార్, మంద రాజేందర్, లెనిన్,అన్వేష్,ప్రసాద్,చంటి,రాజేశ్వర్ రావు,డొలే రమేష్,జహీర్,కాందరి గోపాల్,మార్గం రాజు, శంకర్ రావు,మండలంలోని వివిధ గ్రామాల నాయకులు,మాజీ సర్పంచులు,మండల యూత్ నాయకులు,బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# అధికారం ఇచ్చినోళ్లు ఆకలితో ఉన్నారంటే అవమానపడాలే

40ఏండ్లు ఓట్లేసినోళ్లకు పైసా సాయం చేయని దుద్దిళ్ల కుటుంబం

ఎంబీబీఎస్ చదువు సహాయం అందించమంటే స్పందించలేదు

తండ్రి ఆశయాలు చెప్పకుండా ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే

జ్యోత్స్న ఎంబీబీఎస్ చదువు పూర్తి ఖర్చులను భరిస్తాం

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వెల్లడి



కాటారం, జులై 24, మేజర్ సూర్య న్యూస్: ఓట్లు వేసి అధికారం, పదవులు ఇచ్చిన పేదవర్గాలు ఇంకా ఆకలితో ఉంటూ సాయం కోరుతున్నారంటే అవమానపడాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. కాటారం మండల కేంద్రానికి చెందిన గంట వెంకటస్వామి కూతురు గంట జ్యోత్స్న ఎంబీబీఎస్ కోర్సు కోసం అవసరమయ్యే ఖర్చును తామే భరిస్తామంటూ ప్రకటించారు. గురువారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా 'గిఫ్ట్ ఏ స్మైల్' భాగంగా ఎంబీబీఎస్ చదువుతున్న గంట జ్యోత్స్నను కలిసి చదువుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చూసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ తన జన్మదినం సందర్భంగా చేసే కార్యక్రమాలు బీద ప్రజల ఆకలి తీర్చేలా ఉండాలని, వారి కళ్లలో ఆనందం కనబడాలని గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఇందులో బాగంగానే తాము జ్యోత్స్న కుటుంబానికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. కాటారం మండల కేంద్రానికి చెందిన జ్యోత్స్న గత జనవరి మాసంలోనే తన ఎంబీబీఎస్ చదువుకు సాయం చేయాలని కోరుతూ పేదరికం డాక్టర్ కలలకు అడ్డమని పలు పత్రికల్లో సోషల్ మీడియాలో కథనాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలో తాము సైతం బీద బిడ్డకు అండగా నిలవాలని ప్రెస్మీట్లు నిర్వహించామని తెలిపారు. కానీ ఈ నియోజకవర్గ ప్రజలు 40ఏండ్లుగా ఓట్లు వేసిన దుద్దిళ్ల కుటుంబం బీద బిడ్డ విషయంలోస్పందించలేదన్నారు. ఇన్ని రోజులు దుద్దిళ్ల కుటుంబం స్పందిస్తుందని వేచి చూశామని, కానీ పేదల కష్టాలు, ఆకలి వాళ్లకు అవసరం లేదని, కేవలం ఓట్లు వస్తే నోట్ల సంచులతోవచ్చి ఓట్లు వేయించుకోవడం తప్ప ఇంకేది అవసరం లేదని అర్థం అయిందన్నారు. 40ఏండ్లు ఓట్లు వేసి అధికారం వేస్తే ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఓ పేద కుటుంబంలో జరిగే పెండ్లికో, ఎవరైన చనిపోతనో, గరీబు బిడ్డ చదువులో నయా పైసా సాయం చేయలేదని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రతి ఎన్నికల్లో కాటారం మండల ప్రజలు ఆ కుటుంబానికి వేలలో మెజార్టీ ఇస్తుంటారని, అలాంటి మండలానికి చెందిన ఓ బీద బిడ్డకు సాయం చేయాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరమన్నారు. ఇక్కడ మనం ఓట్లు వేసి అధికారం ఇస్తే ధన్వాడలో ఒకటి, హైదరబాద్లో నాలుగు అద్దాల మేడలు నిర్మించుకుని ఆనందంగా ఉంటున్నారే తప్ప మన ఆకలి , కష్టాలను పట్టించుకోరన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేండ్ల తర్వాత ఓ బీద బిడ్డ తన చదువుకు సాయం చేయాలని కోరడం, అదీ కాటారం కేంద్రంగా దాతల కోసం ఎదురుచూడటం దుద్దిళ్ల కుటుంబానికే అవమానమని ఆయన అన్నారు. ఓట్ల సమయంలో పేదలపై చూపించే ప్రేమ అధికారంలోకి వచ్చిన తర్వా త ఎందుకు చూపించడం లేదన్నారు. తన తండ్రి ఆశయాలను నెరవేర్చుతానంటూ ప్రతిసారి మాట్లాడుతున్న మంథని ఎమ్మెల్యే తన తండ్రి ఆశయాలు ఏంటో ఇప్పటి వరకు చెప్పలేదని, నియోజకవర్గ ప్రజలను చీకట్లో ఉంచడమే తండ్రి ఆశయమా అని ఆయన అన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన తాను తన తల్లి చేసిన సేవలను స్పూర్తిగా తీసుకుని పదేండ్లుగా సాయం చేస్తున్నానని, సేవ చేయడం అంటే కన్పించాలే కానీ మాటల్లో కాదని ఆయన హితవు పలికారు. ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నిస్తే తనను అంతం చేయాలని చూస్తున్నారని, తాను చనిపోయే వరకు సమాజం కోసమే పోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తాను మాట్లాడితే కాంగ్రెస్ పార్టీలోని ఎస్సీ బీసీలు దుర్భాషలాడుతూ మాట్లాడుతున్నారని, తనను తిట్టే సమయాన్ని ఇలాంటి బీదబిడ్డలకు సాయం చేయమని మంథని ఎమ్మెల్యేను అడుగాలని ఆయన సూచించారు.

### నాలాంటోళ్లకు సాయం చేస్తా...గంట జ్యోత్స్న, ఎంబీబీఎస్ విద్యార్థి

తాను ఎన్ని కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ నా లక్ష్యాన్ని నెరవేర్చుకుంటున్నానో అలాంటి పరిస్థితులు మరొకరికి రాకుండా చూసుకుంటానని ఎంబీబీఎస్ విద్యార్థి గంట జ్యోత్స్న అన్నారు. తన చదువుకు అవసరమైన ఆర్థికసాయం అందించేందుకు ముందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్కు రుణపడి ఉంటానని, ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎంబీబీఎస్ పూర్తి చేసి డాక్టర్ వృత్తిలో చేరిన తర్వాత భవిష్యత్లో తనలాంటి వాళ్లకు ఎలాంటి కష్టాలు రాకుండా సాయం అందించేందుకు కృషిచేస్తా. తన కష్టాలను, పేదరికాన్ని గుర్తించి ముందుకు వచ్చి తన కల నెరవేర్చేందుకు సాయం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహరిని, మండల ఇన్చార్జి జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు రామిల్ల కిరణ్, జక్కు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# రామదాసు స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలి

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం

## జాన్ వెస్లీ సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




గోవిందరావుపేట, జూలై 24 (మేజర్ న్యూస్ సూర్య) : మండల కేంద్రంలో గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వీరపనేని రామదాసు వెంకటసుబ్బమ్మ ఐదవ వర్ధంతి సభ నిర్వహించుకోవడం జరిగింది. ఈ సభకు ముందుగా జెండా ఆవిష్కరణ సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు గుండు సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం గోవిందరావుపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ మాట్లాడుతూ రామదాసు స్వాతంత్ర పోరాటంలో, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి జైలు జీవితం గడిపాడని, అనంతరం కృష్ణాజిల్లాలో గన్నవరం తాలూకాలో కమ్యూనిస్టు పార్టీలో సుందరయ్యతో కలిసి పని చేశాడని అక్కడనుండి గోవిందరావుపేటకు వచ్చిన తర్వాత కూడా ఇక్కడ కమ్యూనిస్టు ఉద్యమాలకు బలోపేతం చేస్తూ రైతు పోరాటాలు రైతు పండించిన పంటకు గిట్టు బాటు పోరాటాలు నిర్వహించాడని తెలిపారు. రామదాసు స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని హిందూ మతోన్మాద పోకడలకు వ్యతిరేకంగా లౌకికవాదం, ప్రజాస్వామ్యం కాపాడాలని అందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని మోడీ ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతూ అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాల తయారు చేస్తూ ధనవంతులు ధనవంతులు చేస్తూ నేడు ఒక్క శాతం పెట్టుబడిదారుల దగ్గర 50 శాతం సంపద పోగు పడిందని 50 శాతం ప్రజల యొక్క ఆదాయము మూడు శాతం ఉన్నదని దేశంలో బిజెపి అయినా గతంలో పరిపాలించిన కాంగ్రెస్ అయినా ఎవరైనా పేద ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో నేడు విద్యా వైద్యం ప్రజలకు అందుబాటు లేకుండా కొనుక్కుంటే వచ్చే విధంగా ఉన్నదని అదే కమ్యూనిస్టు పార్టీ దేశాలలో ప్రజలందరికీ విద్యా వైద్య ఉచితంగా ఉన్నదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ఏ హామీ నెరవేర్చలేదని మహిళలకు 2500 ఇస్తామని, వ్యవసాయ కార్మికులకు 12000 ఇస్తామని, రైతుల రుణమాఫీ కూడా అందరికీ వర్తించలేదని ఇట్లా అనేక హామీలు అమలు చేయడం లేదని పేర్కొన్నారు. సిపిఎం పార్టీ కార్యకర్తలు స్థానిక సమస్యలు తీసుకొని ఆగస్టు, సెప్టెంబర్ లో పనిచేయాలని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలల్లో సిపిఎం పార్టీ బలంగా ఉన్నచోట పోటీ చేయాలని ములుగు జిల్లాలో నాలుగు జెడ్పిటిసిలు గోవిందరావుపేట, వాజేడు, వెంకటాపురం, తాడువాయి జడ్పిటిసిలు, 30 ఎంపీటీసీలు పోటీ చేస్తుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూ ఉన్న పార్టీగా ప్రజలు ఆదరించాలని పిలుపునిచ్చారు. అనేక పోరాట నిర్వహించిన ఈ ములుగు జిల్లాలో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని జాన్ వెస్లీ అన్నారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, డిజి నర్సింగ్ రావు, జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి , పొదిళ్ల చిట్టిబాబు, ఎండి దావూద్ కొప్పుల రఘుపతి, ధ్యానం వాసు, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, సోమ మల్లారెడ్డి, కుమ్మరి శ్రీను, గొంది రాజేష్, దుగ్గి చిరంజీవి, జజ్జరి దామోదర్, బచ్చల కృష్ణ బాబు, కట్ల నర్సింహ చారి, గుండు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ తనిఖీ

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి

## 108 జిల్లా మేనేజర్ మేరుగు నరేష్



మల్హర్, జులై 24 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న అత్యవసర 108 అంబులెన్స్ ను గురువారం 108 జిల్లా మేనేజర్ మేరుగు నరేష్ తనిఖీ చేశారు. అందులో ఉన్న మెడిసిన్స్, మెడికల్ ఎక్విప్మెంట్స్ వెరిఫై చేసి వర్కింగ్ కండిషన్ చెక్ చేయడం జరిగింది. అదే విధంగా రికార్డ్స్ వెరిఫై చేయడం జరిగింది.లాస్ట్ త్రీ మంత్స్ పర్ఫామెన్స్ గురించి సిబ్బందితో మాట్లాడారు. ఎప్పటికప్పుడు మెడిసిన్స్ అప్డేట్ చేసుకుంటూ 108 వాహనాన్ని అందుబాటులో ఉంచుకొని కాల్ రాగానే బయలుదేరి మండల ప్రజలకు సేవలు అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ భాస్కర్, పైలెట్ సంపత్ పాల్గొన్నారు.



# రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం



ఏటూరునాగారం. జులై 24.మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలో గురువారం రోజున బిజెపి మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కర్యశాల నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ఆయన చేసిన మంచి పనులు ప్రజలకు వివరించి ప్రతి కార్యకర్త కలసికట్టుగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అదేవిధంగా అప్పుడు బి.ఆర్.ఎస్. ఇప్పుడు కాంగ్రెస్ ఎలాంటి అభివృద్ధి గ్రామాలలో చేయలేదని చేసింది ఏదైనా ఉంటే అది కేంద్ర నిధులతో నని స్మశాన వాటికలు పల్లె ప్రకృతి వనాలు డంపింగ్ యార్డు హరితహారం వీధిలైట్లు సిమెంట్ రోడ్లు అన్నీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే చేశారని అది కూడా నాసిరకంగా చేసి కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు బాగుపడ్డారని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మాయ మాటలు ప్రజలు నమ్మేలా లేరు అని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి జినుకుల కృష్ణకర్రావు జిల్లా నాయకులు సాంబశివరావు ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు గండిపెల్లి సత్యం ఎస్సీ మొర్చ జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ జిల్లా కౌన్సిల్ నెంబర్ గద్దల హరిబాబు మండల కన్వీనర్



గాడి చర్ల రాజశేఖర్ మండల ప్రధాన కార్యదర్శిలు కందడి ఎలంధర్ రెడ్డి,కర్ణ సంపత్ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మి మహిళా మండల అధ్యక్షురాలు పలక గంగ మండల ఉపాధ్యక్షులు అటిక నాగేశ్వరరావు, దుర్గం దుర్గారావు యానాల చంద్రారెడ్డి,మహిళా నాయకురాలు బాసాని సుగుణ, ఆత్కూరి ప్రేమలత కంకణాల నిర్మల, సీనియర్ నాయకులు ఎర్రల ఎల్లయ్య శక్తి కేంద్రాల ఇన్చార్జి నరాల రవి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఎలుక పెల్లి శ్రీను ఓబిసి మండల అధ్యక్షులు కందకట్ల రమేష్,బొల్లె శ్రీను ప్రధాన కార్యదర్శి లొట్ట పిట్టల అజిత్ సీనియర్ నాయకులు ఇర్సవడ్ల జగన్ ఎట్టి లక్ష్మయ్య బూత్ అధ్యక్షులు చెన్న ప్రశాంత్,ఎర్రల శ్రీకాంత్, లక్ష్మణ్ హరిబాబు, పళ్ళ మహేష్ రంజిత్, విజయ్ నరసయ్య పి సమ్మయ్య, వి. రంజిత్,ఏ. నాగరాజు, నరేష్ సిహెచ్ రమేష్,జనగాం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రేగొండలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



## పండ్ల పంపిణీతో సేవా కార్యక్రమం

రేగొండ, జులై 24, మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని, రేగొండ మండల కేంద్రంలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి – జ్యోతి దంపతుల ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. వేడుకలలో భాగంగా ముందుగా కేటీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంకం రాజేందర్ మాట్లాడుతూ.. కేటీఆర్ యువతకు ఒక ప్రేరణ అని, రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో కీలకమని, నిండు నూరేళ్లు ఆయన ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో బీఆర్ఎస్ జిల్లా, మండల స్థాయి నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, యువ



నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గుండ్ల వాగు ప్రాజెక్ట్ పరిశీలించిన ఎస్ఐ కమలాకర్

### ముంపు ప్రాంత ప్రజల అప్రమంతంగా ఉండాలని సూచన

### ఎవరు కూడాచేపల వేటకువెళ్ళవద్దని హితవు

గోవిందరావుపేట, జూలై 24 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని గుండ్ల వాగు ప్రాజెక్టు గురువారం పసరా ఎస్సై అచ్చ కమలాకర్ పరిశీలించారు. మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు ప్రహిస్తున్నాయని, గుండ్ల వాగు ప్రాజెక్టు లోకి 25 అడుగులు గల నీటి సామర్థ్యంకి ఇప్పటికే 24.5 ఫీట్లు వరద నీరు వచ్చి చేరిందని ఇంక పై నుండి వరద నీరు వచ్చి మత్తడి పడే అవకాశం ఉందన్నారు. వరద ప్రవాహం పెరుగుతుండడంతో ముంపు ప్రాంత ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, ఎవరు కూడా చేపల వేటకి వెళ్ళవద్దని సూచించారు. వర్షం తగ్గే వరకు పశువులని, మేకలని ఇంటి దగ్గరే మేపుకోవాలని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు. ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి , అత్యవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలి. ముంపు ప్రాంత ప్రజలు ప్రమాదం అనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పస్రా పోలీస్ స్టేషన్ నంబర్స్ 8712670085, 8712670086 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని, ఎత్తైన సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఎస్సై సూచించారు.

# యువత మత్తుకు దూరంగా ఉండాలి

- చదువుపై దృష్టి సారించాలి
- సాంకేతికత కారణంగా లాభాల కన్నా నేడు నష్టాలే అధికంగా.....
- సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి
- మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్



**మరిపెడ,జూలై 24,మేజర్ న్యూస్(సూర్య):** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,ప్రధానంగా టీనేజీ యువత చదువుపై దృష్టి సారించి ముందుకు సాగితే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్ అన్నారు.అదే విధంగా పెరుగుతున్న సాంకేతికతతో పాటుగా సైబర్ నేరాలు కూడా పెరుగుగున్నాయని వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు వల్ల జరిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహగన కల్పించి సంబంధిత వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతు ఇంటర్ అనేది కీలకమైన విద్యార్థి దశ అని,ఇక్కడి నుంచే భవిష్యత్తు నిర్ణయించుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు.మొబైల్ ఫోన్లను అతి తక్కువగా వినియోగించాలని, సాంకెతికత కారణంగా లాభాల కన్నా నేడు నష్టాలే అధికంగా ఉన్నాయని విద్యార్థులు సోషల్ మీడియాకు వీలైనంత దూరంగా ఉండాలన్నారు. చెడు స్నేహాలు,మత్తు సేవకాలకు దూరంగా ఉన్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్న శిఖరాలకు చేరకుంటార్నారు.ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా,వారికి సహకరించినా చట్టరి త్యానేరమని అలాంటి వారు ఎవరైన కనబడితే వెంటే 100కు డయల్ చేసి సమాచాం˘మివ్వా లన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్,మరిపెడ అదనపు ఎస్ఐ కోటేశ్వర్ రావు, ఏఎస్ఐ, పీసీలు,

# త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి



**కేసముద్రం,జూలై 24:** త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం సన్నాహక కార్యశాల గురువారం స్థానిక లక్ష్మీ సాయి గార్డెన్ లో బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప్పు నూతల రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు బీజేపీ పట్ల సానుకులంగా ఉన్నారని, ప్రస్తుతం గ్రామలలో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతుందన్న విషయాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని,అదే విషయాన్ని మరింత బలంగా మనం ప్రజల్లోకి తీసుకుని పోవాలని ,ప్రతి ఒక్కరూ నిత్యం ప్రజలకు అండగా ఉంటూ వారి కష్టసుఖాలను తెలుసు కోవాలని కోరారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేసముద్రం మండల ప్రభారి చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.బీజేపీ ఇప్పటికే గ్రామీణ ప్రాంతా ల్లోనూ బలమైన శక్తిగా అవతరించిందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని, పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా అన్ని స్థాయిల నేతలు కృషి చేయాలని ఆయన సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసముద్రం మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యాలు, హామీలు అమలు చేయక పోవడంపై ఇంటింటి ప్రచారం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాల న్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్వారా తెలంగాణ గ్రామాభివృద్ధి సాకారమైందని ప్రజలకు తెలియజేయాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అవకాశమి చ్చారు ఈసారి ఒక్క ఛాన్స్ బీజేపీకి ఇవ్వండి'అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని ఆయన నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.కార్యక్రమ కన్వీనర్ కొండపల్లి మహేందర్ రెడ్డి వందన సమర్పణ చేసిన ఈ కార్యక్రమంలో బీజేపీ , మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వరచారి, బోనగిరి ఉపేందర్ ,గాంతి వెంకట్ రెడ్డి , బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జి చెల్లగోల వెంకన్న, సింగంశెట్టి మధు, మల్యాల రాములు, బానోత్ సంపత్, జాటోత్ రమేష్, కొంగరి రవీందర్ రెడ్డి, శ్రీనివాస చారి,బచ్చు లక్ష్మీనారాయణ, జాటోత్ గణేష్ సురేష్,గోపాల్ రెడ్డి, పూర్ణ కంటి భాస్కర్, నరేష్ పాల్గొన్నారు.

# తెలంగాణలో సంతానోత్పత్తి నిష్పత్తి తగ్గుదలపై ఆందోళన

**వరంగల్ టౌన్, జూలై 24, మేజర్ న్యూస్,**

NOVA IVF
FERTILITY

తెలంగాణ రాష్ట్రంలో సంతానోత్పత్తి నిష్పత్తి ఆందోళనకరంగా తగ్గిపోతుందని నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ వరంగల్ కేంద్ర వైద్య నిపుణులు వెల్లడించారు. ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ అనిత అడబోయిన మాట్లాడుతూ... "వంధ్యత్వం కేసులు పురుషులలోనూ, మహిళలలోనూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా వరంగల్ గ్రామీణ ప్రాంతాల యువతలో 80 శాతం మంది పురుషుల్లో వీర్య సంబంధిత లోపాలు గమనిస్తున్నాం," అని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సంతానోత్పత్తి నిష్పత్తి 1.5 నుండి 1.7 మధ్య ఉండటం పరిస్థితి తీవ్రతను సూచిస్తున్నదన్నారు. "పురుషులలో 25 నుండి 45 ఏళ్ల వయస్సు మధ్య వంధ్యత్వం అధికంగా కనిపిస్తుంది. యువకులలో తక్కువ వీర్యకణాలు, అసాధారణ కదలికలు, నెమ్మదిగా కదిలే వీర్యకణాలు తారసపడుతున్నాయి," అని పేర్కొన్నారు.వంధ్యత్వానికి ప్రధాన కారణాలుగా మానసిక ఒత్తిడి, పొగతాగడం, మద్యం, అధిక పని భారాలు, కాలుష్యం, నిశ్చల జీవనశైలి, అధిక బరువు, జీవనశైలీ వ్యాధులు, హార్మోన్ల అసమతుల్యతలు, అనారోగ్యాలు వంటి అంశాలు ఉన్నాయని వివరించారు. అలాగే మహిళల్లో అధిక వయస్సు, పీసీఓఎస్, అండాశయ సమస్యలు, ఎండోమెట్రియోసిస్ వంటివి ప్రధాన కారణాలుగా ఉన్నాయని వెల్లడించారు. ఫెర్టిలిటీ సమస్యలను గుండె జబ్బులు, మధుమేహంలా చూడాలని సూచించారు."గర్భధారణ అనేది ఇద్దరు భాగస్వాముల ఉమ్మడి బాధ్యత. ఇద్దరూ ఆరోగ్యకరమైన జీవనశైలి, పోషకాహారం, నిర్దిష్ట వైద్య సలహాలతో ముందుకు వెళ్లాలి. నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ వరంగల్‌లో ఆధునిక టెక్నాలజీతో కూడిన చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. సమగ్ర పరీక్షలతో కుటుంబ కలలు నెరవేర్చుకోవచ్చు," అని డాక్టర్ అనిత తెలిపారు.

# వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రం ఉంచాలి

- మరిపెడ వైద్యాధికారి డా. గుగులోతు రవి నాయక్



**మరిపెడ,జూలై 24,మేజర్ న్యూస్(సూర్య):** వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు రాకుండా ఉంటాయని,విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటుగా పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని మరిపెడ పీహెచ్ సీ వైద్యాధికారి డా. గుగులోతు రవి నాయక్ సూచించారు.గురువారం ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల లో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 60 మంది విద్యార్థులను పరీక్షించి మందులు పంపిణి చేశారు.అనంతరం హాస్టల్ లో ఉన్న వంట శాల,స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ పరిసరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న,పల్లె దవాఖాన సిబ్బంది సిరి,సూపర్ వైజర్ కృష్ణ, సుదర్శన్,ఆచార్యులు, ఏఎన్ఎం ఝాన్సీ,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయిలో వేతనం అందించాలి

- మరిపెడ ఎంపీడీవో కార్యాలయ సిస్టం ఆపరేటర్లు



**మరిపెడ,జూలై 24,మేజర్ న్యూస్(సూర్య):** ఎంపీడీవో కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్లకు పూర్తి స్థాయి వేతనం అందించాలని లేని పక్షంలో శాంతి యుత నిరసన చేపడతామని మరిపెడ కార్యాలయ సిబ్బంది అన్నారు.ఈ మేరకు గురువారం వారు ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆపరేటర్లకు అంగీకరించిన జీతం రూ.22,750వేలకు బదులుగా ఈ ఏడాది నుంచి రూ.19,500 వేలు జీతం వేస్తున్నారన్నారు.2015 నుండి పనిచేస్తున్నప్పటికీ, ప్రభుత్వం నుండి ఎటువంటి ఉద్యోగ భద్రత,ఆరోగ్య కార్డులు ఇతర ప్రయోజనాలు అందలేదని,ప్రస్తుతం ఉన్న జీతం కూడా కోత పెట్టడం సరికాదన్నారు.ఏప్రిల్,మే జూన్ 2025 కు పెండింగ్ జీతాల చెల్లింపును చేసి తమ డిమాండ్లు నెరవేరకపోతే జూలై 24,2025 న శాంతియుత నిరసనను తెలియజేస్తామన్నారు.వినతి పత్రం అదించిన వారిలో ఎంపీవో సోమ్లాల్,ఆపరేటర్లు ఉమా,షేక్ మునీర్,ఆర్ ఉమేష్,ఎస్ ప్రశాంత్ ఉన్నారు.

# రాజీవ్ గృహకల్ప, పలు కాలనీలలో నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు.

**హాసన్పర్తి, జూలై 24, మేజర్ న్యూస్ (సూర్య).**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధి లోని బట్టుపల్లి రాజీవ్ గృహకల్ప ఇంది రమ్మ కాలనీలో పలు సమస్యలలో భాగంగా కాలనీలో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించి సంబంధిత మున్సిపల్ అధికారులకు సమాచారం అందజేయగా గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి లైన్ రిపేర్ చేయించి నీళ్ళ సమస్యను పరిష్కరించారు.రాజీవ్ గృహ, పలు కాలనీలో నీళ్ల సమస్యను తెలియజేయగా వెంటనే స్పందించి సమస్య పరిష్కరించేలా కృషి చేసిన ఎమ్మెల్యే నాగరాజు, మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా స్నేహ గ్రామ సంఘం 16వ మహాసభ

## మా లక్ష్యం మా అభివృద్ధి..ప్రభుత్వ చేయూత అదే మాకు బాసట..

## గ్రామ సంఘం అధ్యక్షురాలు సట్ల సాధిక



**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి జూలై 24):-** జనగామ: మేకలగట్టు గ్రామ పంచాయతీ కార్యాలయంలో 16వ మహాసభను కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం గ్రామ సంఘం అధ్యక్షురాలు సట్ల సాధిక అధ్యక్షతన ప్రారంభించుకోని వారి యొక్క విజయాలు, ఆర్థిక లావాదేవీలు మరియు సామాజికి అంశాలను చర్చించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ 2024-2025 సంవత్సరంలో మా గ్రామ సంఘం వ్యాపార పరిమాణం రు 21 11590/- గా ఉంది . గత సంవత్సరం ఆదాయం, రూ 2,75,046, గత సంవత్సరం, ఖర్చులు 95,948/- ఒక సంవత్సరం నికర ఆదాయం 179098 ఉన్నవి, ఇప్పటి వరకు మొత్తం నికర ఆదాయం రుణలు 12, 27, 811/- గ్రామ సంఘం మొత్తం ఆస్తులు, 23,72118/- ఉన్నాయి అని చెప్పటకు సంతోషిస్తున్నాను అని అన్నారు. ఈ మధ్యకాలంలో 27 సంఘాలకు, రూ. 7,35,000/-(వి ఎల్ ఆర్) వడ్డీలు వచ్చాయి. మండల స్థాయిలో 3వ ర్యాంకు వచ్చింది, నియోజకవర్గ స్థాయిలో ఇందిరా మహిళ శక్తి సంబరాలలో ఎమ్మెల్యే చేతుల మీద ప్రశంశ పత్రము తీసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం బ్యాంక్ నుండి:, 2,50,00,000/- (25 కోట్లు) రుణాలు తీసుకున్నాం ఇట్టి రూపాయులు, 100శాతం తిరిగి చెల్లిస్తున్నాము. సంఘాలలో మాకు ఎంత అవసరం. ఉంటే అంత మేర, బ్యాంకు గ్రామ సంఘం, శ్రీనిధి, నుండి రుణాలు తీసుకుంటూ దీని ద్వారా మా యొక్క ఆర్థిక పరిమాణం పెంచుకుంటున్నాము అని చిన్న సంఘాల సభ్యులు, వంగాల రజిత, ముక్క స్వర్ణలత, గోపగోని విజయ, ఏం.డి షనాజీ బేగం, దాసరి మంజుల చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ సంధ్యరాణి.మాజీ ఏం పి టి సి బానోత్ భిక్షపతి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఉడుత గోపాల్, గ్రామ నాయకులు, గ్రామ సంఘం సబ్యులు దాసరి మంజుల, రజిత, షహజీ బేగం, ఉడుత సిద్దమ్మ, స్వాతి,కళ్యాణి, అరుణ ,సంతోషి , ఇతర సబ్యులు పంచాయతీ కార్యదర్శి , ఎ ఎన్ ఎమ్ , అంగవాడి టీచర్లు, వి వో ఏ బండారి సోమయ్య, రాజమౌళి, తదితరులు పాల్గోనడం జరిగింది.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కమలాపూర్ జూలై 24 మేజర్ న్యూస్ సూర్య :-**



మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ డైరెక్టర్ తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం జరుగుతున్న సమయంలో స్వరాష్ట్ర సాధన కోసం అమెరికాలో ఉద్యోగాన్ని వదులుకొని ఉద్యమంలో పాల్గొన్నారని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటుపై కేంద్రం నిర్లక్ష్యం చూపడంతో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటేందుకు 2006 కరీంనగర్ ఎంపీ గా రాజీనామా చేసిన కేసీఆర్ ఉప ఎన్నికల్లో గెలవడం కోసం కేటీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. 2008 లో సిరిసిల్ల నుండి పోటీచేసిన కేటీఆర్ గెలుపొంది ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచి ఐటి, పురపాలక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేశారని కొనియాడారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకువచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి,మాజీ జెడ్పిటిసి నవీన్ కుమార్, మాజీ ఎంపీపీ లక్ష్మణరావు, కమలాపూర్ మాజీ ఎంపిటిసి మాట్ల వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతో జరుగుతున్న పనులపై కాంగ్రెస్ బిఆర్ఎస్ నేతల కొట్లాట

## తాము పనులు మంజూరు చేయించామని మాజీ సర్పంచ్

## కాంగ్రెస్ నేతల ఆరోపణలు

## స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని ప్రచారంతో

## రాజకీయ వేడి

**నడికుడ జూలై 24 మేజర్ న్యూస్ సూర్య**

కేంద్ర ప్రభుత్వ మారుమూల అభివృద్ధి పథకం నిధు లు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల నిధుల నుండి మంజూరు అయిన పులిగిల్ల నుండి ధర్మారం వరకు రోడ్డు నిర్మాణ పనులు కల్వర్టులకు నిధులు మంజూరు అయ్యాయి. పనులు నడుస్తున్న క్రమంలో నడి కూడా గ్రామ మాజీ సర్పంచ్ మండల టిఆర్ఎస్



నేత రవీందర్రావు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి చొరవతో పనులు జరుగుతున్నాయని ప్రకటనలు జారీ చేయడం వెంటనే కాంగ్రెస్ నేతలు మండల ప్రధాన కార్యదర్శి మలహర్రావు కాంగ్రెస్ నేతలు బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్న పనుల వద్దకు వెళ్లి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మంజూరు చేయించి పనులు జరిపిస్తున్నారని ప్రకటిస్తూ పత్రికలకు విడుదల చేసిన ప్రకటన మండలంలో చర్చని య అంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి చొరవ మూలంగానే నడి కూడ మండలంలో అభివృద్ధి పనులు జరిగాయని అందులో భాగంగానే కల్వర్టు నిర్మాణం పూర్తి జరుగుతుందని ప్రకటనలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అందుకు స్పందించిన కాంగ్రెస్ నేతలు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మండలంపై ప్రత్యేక దృష్టిసారించి అభివృద్ధి పనులు ముందుకు తీసుకుని వెళ్తున్నాడని నిధులు మంజూరు చేయించి పనులు జరిగేలా చూస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే చల్లధర్మారెడ్డి నిర్లక్ష్యం చేయగా ప్రస్తుత ఎమ్మెల్యే మండలాన్ని అభివృద్ధి పథకంలో తీసుకొని వెళ్తున్నా డని ప్రకటన చేయడం జరిగింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభించారు. రోడ్డు నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి కావడం కల్వర్టులు నిర్మిస్తున్న క్రమంలో కాంగ్రెస్ టీఆర్ఎస్ నేతలు పనులు మా ఘనత అని అంటే మా ఘనత అని ఆరోపణలు చేసుకోవడం చూస్తుంటే ఇప్పుడే ఎన్నికల ప్రారంభమ అయ్యాయని పలువులు చర్చించుకుంటున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభమైన రోడ్డు పనులు పలు వివాదాలకు కేరాఫ్ ఆ గతంలో మారాయి. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో సైతం ఇల్లు కోల్పోయిన బాధితులు అందరికీ న్యాయం జరగలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# ఘనంగా కేటీఆర్ బర్త్ డే వేడుకలు



**పెద్దవంగర, జూలై 24,(సూర్య న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రగతి కోసం నిరంతరం పరితపించే శ్రామికుడు ఐటీ రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన అపర మేధావి, నవ శకానికి దిక్సూచి, యూత్ ఐకాన్, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం పెద్ద వంగర మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేకు కట్ చేసి స్వీట్లు పండ్లను పంపిణీ చేశారు. కేటీఆర్ బర్త్ డే సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులకు స్వీట్లు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదుల్ ఐలయ్య, తొర్రూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, నాయకులు శ్రీరామ్ సుధీర్, దుంపల సమ్మయ్య, వేముల రఘు, రాసాల సమ్మయ్య, గద్దల రమేష్, భూక్య శ్రీను, నిమ్మల విజయ, కూకట్ల వీరన్న, ఫ్యాక్స్ డైరెక్టర్ అనపురం రవి, మాజీ ఎంపిటిసి సుదగాని రామ్మూర్తి, కుందూరు వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, సోషల్ మీడియా మైలపాక అనిల్, దుంపల వేణు, గిరిగాని రవి, పూల్ సింగ్, నవీన్, చిలుక బిక్షపతి, శ్రీరామ్ రాము తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**హసన్పర్తి, జూలై 24, మేజర్ న్యూస్ (సూర్య).**



గ్రేటర్ వరంగల్ 5వ డివిజన్ హనుమాన్ నగర్ ఫేజ్ 1కాలనీ లో బీ.ఆర్.ఎస వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే మాజి మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సందర్భంగా కేకు కట్ చేశారు. అనంతరం బీ.ఆర్.ఎస పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఐటీ రంగానికి విశేష కృషి చేసి హైద్రాబాద్ ని అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బి.అర్.ఎస నాయకులు కుమార్ రెడ్డి, సిరి మల్లె ప్రవీణ్, మొట్ల రాజ్ కుమార్, వెంకటేష్, రవి కిరణ్, సంతోష్, సిరాజ్, శ్రీను,తదితరులు పాల్గొన్నారు

# శివాజీ ని పరామర్శించిన నాగుర్ల

**నడికుడా జూలై 24 మేజర్ న్యూస్ సూర్య**



నడికూడ మండలం, నర్సక్క పల్లి గ్రామానికి చెందిన ఆరె సంఘం నాయకులు పుస్కూరి రాజయ్య పుత్రుడు పుస్కూరి శివాజీ ఇటీవల అనారోగ్యంతో, హృద్రోగ సమస్యతో బాధపడి తన యొక్క గుండెకు స్టంట్ వేసుకోవడం జరిగింది. తనని మరియు పుస్కూరి రాజయ్య గారి సతీమణి రాధాబాయి గారి కాలు విరుగగా నర్సక్క పల్లె గ్రామంలోని తన నివాసానికి వెళ్లి, ఆరోగ్య విషయాలను తెలుసుకొని, ల ఏదైనా అవసరం ఉంటే తనకు ఫోన్ చేసి తెలపాని అన్నారు. తమకు అండగా ఉంటానని వారికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్,రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా ఆర్ఎంపి, పిఎంపీల సంఘం అధ్యక్షుడు నాగుర్ల సంతోష్ రావు సురావు కిషన్ రావు శివారావు బాబురావు తాళ్లపల్లి రమేష్ పాడి చందర్ రెడ్డి యాకబు రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే

# లక్ష్యంగా పనిచేయాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి



**పెద్దవంగర, జులై 24, సూర్య న్యూస్)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాసరెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం నందు మండల బిజెపి అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న కర్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు నిరంతరం కష్టపడాలని, సమన్వయంతో ముందుకెల్లి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ వివరించి చెప్పాలని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం మాత్రమేనని, గ్రామాలలో సిసి రోడ్లు, వీధిలైట్లు, వైకుంఠధామాలు, ఇంటింటికి మరుగుదొడ్లు, పేదలకు గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్ భారత్, ఉచితంగా ఐదు కిలోల రేషన్ బియ్యం లాంటి పథకాల గురించి గ్రామాల్లో ఉన్న ప్రజలకు తెలియచేయాలని కార్యకర్తలకు సూచించారు. బిజెపి శ్రేణులు ప్రతి ఒక్కరూ అభ్యర్థుల గెలుపుకై సమన్వయంతో శ్రమిస్తే విజయ అవకాశాలు బిజెపి వైపే ఎక్కువగా ఉన్నాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లేగా రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు సాయిని ఝాన్సీ, అసెంబ్లీ కన్వీనర్ పూసల శ్రీమాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్,ఎస్టి మోర్చా కన్వీనర్ శ్రీనివాస్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి రాము, బీజేవైఎం మండల అధ్యక్షుడు సందీప్, నాయకులు ఆనంద్,సోమన్న, హరీష్, రాజు, రవి, శ్రీకాంత్, విష్ణుమూర్తి, బాలు, శీను, వెంకటనారాయణ, కిరణ్, శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**తరిగొప్పుల 24 మేజర్ న్యూస్ సూర్య**

ధీర్ఘకలికంగా నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ మహిపాల్ రెడ్డి కి గురువారం రోజున వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బానోత్ వసంత్ నాయక్, భూక్యా శివరాం నాయక్, కొయ్యడ శ్రీరాములు, మండల శాఖల అధ్యక్షా, కార్యదర్శులు గంగుల ప్రవీణ్, ఆవుల అమర్నాథ్, కొండ శ్రీనివాస్, మనుక సంపత్, ఉపాధ్యక్షులు యూసుఫ్ పాషా,వస్కుల జాయేందర్, తేజవత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### హసన్పర్తి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రత్యేక కార్యశాల

**హసన్పర్తి, జులై 24, మేజర్ న్యూస్ (సూర్య).** హసన్పర్తి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై, ఆశావాహుల పేర్లు సేకరణ,ఎంపిటిసి ఎన్నికల్లో ముందస్తు ప్రణాళికలు, సమగ్ర కార్యాచరణపై వివరంగా దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు మాజీ ఎంపిటిసి పెద్ది మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రేణుకుంట్ల సునీత, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి చల్లగోండ ప్రభాకర్ రెడ్డి, నాయకులు గుర్రాల చంద్రమౌళి, చకిలం రాజేశ్వరరావు, జీల సురేష్ యాదవ్, జిల్లా, మండల పార్టీ పదధికారులు,బూత్ అధ్యక్షులు, నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యశాల అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులు 28వ బూత్ అధ్యక్షులు కందుకూరి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.




### పల్లె దవాఖాను సందర్శించిన వైద్య నాణ్యత ప్రమాణాల సూచిక అధికారులు

**భీమదేవరపల్లి, జూలై 24(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మల్లారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని వైద్య నాణ్యత ప్రమాణాల సూచిక అధికారులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పల్లె దవాఖానాలోని నాణ్యతా ప్రమాణాలు, రోగులకు మెరుగైన వైద్య సేవలు, మందుల నిల్వలు, రికార్డుల నిర్వహణ ను పరిశీలించారు. అనంతరం డి ఎం హెచ్ ఓ డా. అప్పయ్య, డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ సాగర్ మాట్లాడుతూ.. మల్లారం పల్లె దవాఖానా కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించనున్నట్లు పేర్కొన్నారు. తాజాగా నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్స్ సర్టిఫికెట్ కోసం జాతీయ స్థాయి సభ్యులతో ఆన్ లైన్ లో మూల్యాంకనం జరిగినట్లు తెలిపారు. ఇందులో భాగంగా పల్లె దవాఖానాను సందర్శించినట్లు చెప్పారు. ఇందులో మెడికల్ ఆఫీసర్లు డా. ప్రదీప్ రెడ్డి, డా. నివేదిత, సూపర్వైజర్లు రాజయ్య, రత్నభారతి, రాజు, వైద్య సిబ్బంది ఉన్నారు.



### ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు

**నర్సంపేట జులై 24మేజర్ (న్యూస్) సూర్య**



బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకల్లో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.- ఈ సందర్భంగా నేషనల్ హైవే 365 డివైడర్ మధ్యలో చెట్లు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.చేనేత వర్గానికి అండగా తెలంగాణ రాష్ట్రంలో ఐటీ కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్ గా కేటీఆర్ విధి నిర్వహణ చాలా గొప్పదని అన్నారు.అంతర్జాతీయ కంపెనీల నుండి పెట్టుబడులు తీసుకు రావడంలో రారాజు కల్వకుంట్ల తారక రాముడు అని అన్నారు.నవ శకానికి నాంది పలుకుతూ యువతకు ఆదర్శంగా ఉంటూ రాజకీయాల్లో



తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కేటీఆర్ అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అలసత్వాన్ని మోసపూరితతనాన్ని నిలువుద్దంగా నిలబడి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్న గొప్ప నాయకుడు కేటీఆర్ అని అన్నారు.రాజకీయాలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలంగాణ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయే కార్యక్రమాలు చేస్తున్న కేటీఆర్ సేవలు చాలా ముఖ్యమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేతకానితనాన్ని అధికార పార్టీ అధికార మదాన్ని అడ్డు నిలిచి పేద ప్రజలకు సబ్బండ వర్గాలకు అక్కున చేర్చుకున్న ఘనత కేటీఆర్ కి దక్కుతుందని అన్నారు.ఈ పుట్టినరోజు వేడుకల్లో పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జిలు గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు సొసైటీ డైరెక్టర్లు యూత్ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

### యువత మత్తుపదార్థలకు దూరంగా ఉండాలి

**తరిగొప్పుల జులై 24 మేజర్ న్యూస్ సూర్య**



సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తరిగొప్పుల ఏఎస్ఐ రాజయ్య అన్నారు తరిగొప్పుల మండల కేంద్రంలోని పి ఎం ఎస్ ఆర్ ఐ జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం రోజున జాగృతి పోలీస్ కళాబృందం వారిచే విద్యార్థులకు గంజాయి డ్రగ్స్ గుట్కా ఆన్లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలని సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి సైబర్ నేరాలు జరిగినప్పుడు కంగారు పడకుండా ప్రభుత్వం సూచించిన హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫోన్ చేసి సమాచారాన్ని వారికి అందించాలని కోరారు వీటితోపాటుగా విద్యార్థుల చేత గంజాయి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఎంఈఓ జానకి అధ్యాపకులు పోలీసు సిబ్బంది కళాబృందం ఇన్చార్జి ఏఎస్ఐ నాగమణి విలియమ్స్ వెంకటేశ్వర్లు రత్నయ్య పూల్ సింగ్ శ్రీనివాస్ నారాయణ విక్రమ్ రాజు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**పెద్దవంగర, జులై 24, (సూర్య న్యూస్)**

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ అన్నారు. గురువారం మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మహేందర్ కు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ దశల వారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా బాధ్యులు సోమారపు ఐలయ్య, టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనను సవరించి 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూడాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్లు మరియు పెండింగ్ బిల్లులు, కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల యొక్క పెన్షన్ బెనిఫిట్స్ ను విడుదల చేయాలని, పిఆర్సి నివేదికను తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని కోరారు. 2003 డీఎస్సీ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. బదిలీలతో పాటు జిహెచ్ఎం, ఎస్ ఎ పి ఎస్ హెచ్ఎం పదోన్నతులను షెడ్యూల్ ను విడుదల చేయాలని, 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు ఎర్ర వెంకన్న గోడిశాల దేవదాస్, పెండ్లి రవీందర్ రెడ్డి, మండల బాధ్యులు చంద్రగిరి ప్రభాకర్, జంగిలి రాజు ఉన్నారు.

# నేటి యువతరానికి స్ఫూర్తి కేటీఆర్

**ఆత్మకూరు జులై 24, మేజర్ న్యూస్ (సూర్య):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదినోత్సవ వేడుకలను మాజీ పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్ ఆధ్వర్యంలో. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గొప్ప విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్ అని అదే విధంగా హైదరాబాద్ ఐటి రంగంలో అనేక దేశ విదేశాల నుంచి వివిధ కంపెనీలను తీసుకువచ్చి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన నాయకుడు కేటీఆర్ అని అన్నారు. నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలిచే నాయకుడు కేటీఆర్ పేద ప్రజల ఆశాజ్యోతి కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో .మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, ఎండి అంకుష్, మాజీ వార్డ్ నెంబర్లు రేవూరి ప్రవీణ్ రెడ్డి, కొమ్ము కుమారస్వామి, నత్తి రవీందర్, పి ఏ సి ఎస్ డైరెక్టర్లు నత్తి సుధాకర్, వీర్ల వెంకటరమణ ,మాజీ వ్యవసాయ కోఆర్డినేటర్ భాష బోయిన సాగర్, పెరుమాండ్ల భిక్షాపతి, పొగాకుల సంతోష్, డాక్టర్ భాషబోయిన పైడి, భాష బోయిన సదానందం, అంద్రూ విశ్వేశ్వర్ రెడ్డి, పూజారి రాంగోపాల్, ఎర్ర తిరుపతిరెడ్డి , వెల్దె కోటయ్య ,భాష బోయిన ఐలయ్య, భయ్యా (బాబు )కుమారస్వామి, కరివేద మహేందర్ రెడ్డి ,నాగెల్లి రాజు, మంద రవి, కోగిల రవీందర్ ,కొమ్ము పూర్ణ చందర్ ,బగ్గి అశోక్, మండల తిరుపతిరెడ్డి, కటుకూరి, విజయేందర్ రెడ్డి వీర్ల సురేష్ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### బయ్యారం ఎస్బిఐ బ్యాంకులో బంగారు నగలపై

# లోన్ కోసం రైతులు ఇబ్బందులు

## -వ్యవసాయ పెట్టుబడుల సీజన్ లో బ్యాంకుల సేవలు అంతంత మాత్రమే

**బయ్యారం,మేజర్. న్యూస్ సూర్య,జులై 24.**

బయ్యారం మండలంలో యూనియన్ బ్యాంక్,గ్రామీణ వికాస్ బ్యాంక్,రైతు సహకార బ్యాంక్,ఎస్బిఐ బ్యాంకులు ఉన్నాయి.మండలంలో పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి పలువురు జీవనాధారం సాగిస్తుంటారు. వారి అవసరాల కోసం బ్యాంకులలో బంగారు నగల పై లోన్ల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతు వ్యవసాయ పెట్టుబడులు కోసం నగదు రాక పడిగాపులు కాస్తూ,తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.ఏజేన్సీ మండలం కావడంతో సాగు భూమి ఉన్నా,పట్టా పాస్ బుక్ లు రాక రైతులు ప్రయివేటు, బ్యాంకు లను ఆశ్రయించి తమ అవసరాల తీర్చుకుంటున్నారు.బయ్యారం ఎస్బిఐ బ్యాంక్ లో ఈ మద్య కాలంలో బ్యాంకు మేనేజర్ బదిలీపై వెళ్లడంతో వ్యవసాయ అవసరాల కోసం రైతులు తమ పెట్టుబడి కోసం 20 రోజుల నుండీ బ్యాంకు ఖాతాదారులు బంగారంపై లోను పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది.



బయ్యారం ఎస్బిఐ బ్యాంకు నందు ఖాతా ఉన్నా,మా వ్యవసాయ పెట్టుబడి కోసం, డబ్బులు బయట దొరకడం లేదని,బంగారంపై రుణం తీసుకునేందుకు గత పది రోజుల నుండి తిరుగుతున్న రుణం పొందలేకపోతున్నా,వ్యవసాగు పెట్టుబడి గగణంగా మారింది.దీనిపై బ్యాంకు క్యాషియర్ నాగరాజును వివరణ కోరగా గతంలో పనిచేసిన మేనేజర్ బదిలీపై వేరే ప్రాంతం వెళ్లారని, రోజు బ్యాంకు లావాదేవీలు నడవడానికి,తాత్కాలిక మేనేజర్ ను బయ్యారం బ్రాంచ్ కు అధికారులు పంపిస్తున్నారని, బంగారంపై లోన్ పొందాలంటే కొత్త మేనేజర్ రావాల్సిందే.నా చేతిలో ఏమి లేదన్నారు.

బ్యాంకు ఖాతా దారుడు:రైతు ఇంద్రారెడ్డి.

# స్థానిక ఎన్నికల్లో బిజెపిదే గెలుపు ఖాయం.

### డీజేవైయం రాష్ట్ర కార్యదర్శి మదన్ నాయక్.



**నర్సింహులపేట జులై 24 సూర్యా మేజర్ న్యూస్.**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి దే గెలుపు కాయం బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ నాయక్. మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు సతీష్ అధ్యక్షతన స్థానిక ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ నాయక్ హాజరై మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక నిధులు నిధులు ఇచ్చిందని ప్రతి గ్రామాల్లో సీసీ రోడ్డు నుంచి మొదలుపెడితే వీధి స్తంభాలకు వెలిగే వీధి దీపాల వరకు నిధులు ఇచ్చింది నరేంద్ర మోడీ ప్రభుత్వమేనని ఆయన అన్నారు.10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ రాబందుల్లాగా దూసుకుందని ఆ రాబందులను అధికారం నుంచి దించింది యువకులేనని అలాంటి యువకులే ఈసారి భారతీయ జనతా పార్టీ నుంచి సర్పంచ్ అభ్యర్థులుగా ఎంపిటిసి అభ్యర్థులుగా జెడ్పిటిసి అభ్యర్థులుగా పోటీ చేస్తూ ప్రజల ప్రక్షమై గ్రామాలను అభివృద్ధి చేయడానికి భారతీయ జనతా పార్టీకి గ్రామాలలో ప్రజలు అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. అంతేతప్ప ఆరు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన పార్టీకి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా లేరు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నెలకుర్తి గోవర్ధన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నీలకుర్తి సత్యనారాయణ రెడ్డి, మెరుగు యాకయ్య, బూత్ అధ్యక్షులు బానోత్ రమేష్, శారద రెడ్డి, పొన్నం ఉపేందర్, తాడబోయిన మహేష్, కాలు నాయక్, ఎండి ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.

**బయ్యారం మేజర్ న్యూస్ సూర్యజులై 24.**



బయ్యారం మండలంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆద్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు పార్టీ శ్రేణులు బయ్యారం బస్టాండ్ సెంటర్ సమీపంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు పాల్గొన్నారు.అనంతరం బయ్యారం,గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదని,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో అనేక సంక్షేమ పథకాలను వదిలివేసి,తమ మార్కు కోసం,అమలు కాని హామీలను ప్రకటించి గద్దెను ఎక్కారని, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ,ఇరుప రాజేష్, మమత, సంపత్,శ్రీను, లక్ష్మణ్ నాయక్,రావురి శరత్,సింగారం శ్రీను, రాము, ప్రవీణ్, యాకయ్య, గంగావతి రవి, చెరుకుపల్లి గోపి,రాజ్ కుమార్ భానోత్, మంజు, భూక్యా రవి తదితరులు పాల్గొన్నారు.



# బయ్యారం మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



**బయ్యారం జులై 24.మేజర్ న్యూస్ సూర్య**
ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి బయ్యారం మండలంలో పర్యటించి ఇస్కమీది, మిర్యాలపెంట, లక్ష్మి పురం,నారాయణ పురం, కంభాలపల్లి,అల్లిగూడెం,జగత్రావు పేట, కొయ్యగూడెం, కస్తూరినగరం,రామచంద్ర పురం, మెట్లతిమ్మాపురం, ఇర్సులాపురం, కోటగడ్డ గ్రామ పంచాయితీలల్లో నూతనంగా నిర్మించు కుంటున్న ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందరమ్మ ఇళ్ళు త్వరగా నిర్మించుకోవాలని, నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న తెలియ జేయాలని తెలిపారు అలాగే ఇండ్ల పై విద్యుత్ తీగలు అడ్డొస్తే వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కంభాలపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువులు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లా డుతూ వరి మొక్కజొన్న పంటలకు యూరియ ఇతర ఎరువులను తక్కువగా వాడాలని సూచించారు. అనంతరం కంభాలపల్లి గ్రామంలో నూతన టీ.జి.ఎస్.ఆర్.టీ. సి బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బయ్యారం మండల మీదుగా రామగుండల వయా కంభాలపల్లి ఇల్లందు కు ఆర్టీసీ బస్సు మంజూరు చేయాలనీ తెలంగాణ రాష్ట్ర రవాణా మంత్రి. పొన్నం ప్రభాకర్ ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని దాంతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా టీ.జి.ఎస్.ఆర్.టి.సి సంస్థ ద్వారా రెండు వందల కోట్ల మహిళా ప్రయాణికులను చేరవేసిన సందర్భంగా మహబూబాబాద్ డిపో నుండి నూతన బస్సును మంజూరు చేయడం జరిగిందని ఈ యొక్క బస్సు సౌకర్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. అలాగే అల్లిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ కార్యదర్శిని మరియు గ్రామ పంచాయితీ నిర్మాణనికి ఉచితంగా 10 గుంటల స్థలం ఇచ్చిన స్థల దాత మేకపోతుల నాగేశ్వరావు గారిని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమాలల్లో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,మాజీ ఎంపీపీ గుగు లోత్ కిషన్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారాం రెడ్డి, తెల్లం బిక్షం, ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ బానోత్ రాము నాయక్, సనప సోమేశ్, కోటి, బానోత్ లింగ్య, పాయం వెంకటేశ్వర్లు,రవి, కారం సురేష్, బానోత్ సుధాకర్ నాయక్, గుగులోత్ మంగీలాల్, గట్ల గణేష్, తొట్టి కృష్ణ,రాసమళ్ళ నాగేశ్వరావు, ఏనుగుల రాకేష్, తాడబోయిన ప్రభాకర్, కందు కూరి ప్రదీప్,మోహన్ జీ, మాజీ సర్పంచ్ రమేష్, బానోత్ నాగరాజు, వెంకటపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మొదటివిడత బకాయిలను వెంటనే చెల్లించాలి

**ఇండ్లు నిర్మించుకునే స్థోమత లేనివారికి ప్రభుత్వం వడ్డీ లేని ఋణాలు మంజూరు చేయాలి**

**ఓయూ విద్యార్థి జేఏసీ వ్యవస్థాపక సభ్యులు ఇప్ప పృథ్వి రెడ్డి**

**దేవరుప్పుల జూలై 24 మేజర్ న్యూస్ (సూర్య):**
ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్దిదారులకు ప్రభుత్వం వెంటనే మొదటి విడుత బకాయిలను చెల్లించాలని దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన ఉస్మానియా విద్యార్థి జేఏసీ వ్యవస్థాపక సభ్యుడు ఇప్ప పృథ్వి రెడ్డి డిమాండ్ చేసాడు. ఇండ్లు పొందిన లబ్ధిదారులు తాము ఇదివరకు ఉంటున్న నివాసాలను కూల్చివేసి కొత్త నిర్మాణాలు చేపట్టగా వారందరూ ప్రస్తుతం కిరాయి ఇండ్లల్లో, పూరీ గుడిసెల్లో నివాసం ఉంటున్నారని అన్నారు. అనేక మంది లబ్ధిదారులు మొదటి దశ వరకు నిర్మాణాలు పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు బకాయిలను విడుదల చేయకపోవడం వలన నిర్మాణాలు నిలిచిపోయాయని అన్నారు. వేల రూపాయల ఇంటి కిరాయిలు చెల్లిం చలేక, పూరీ గుడి సెల్లో, రేకుల షెడ్డుల్లో నివాసం ఉంటూ లబ్ధిదా రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే చొరవ చూపి బిల్లులను సకాలంలో విడుదల చేయడం ద్వారా గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి అవుతాయని అన్నారు. చాలా గ్రామాల్లో లబ్ధిదారులకు ఆర్థిక స్థోమత లేక గృహ నిర్మాణాలు ఇంకా మొదలుపెట్టలేదని అట్లాంటి వారిని గుర్తించి ప్రభుత్వం మూడు లక్షల రూపాయల వరకు వడ్డీ లేని ఋణాలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.



# కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**ఇనుగుర్తి, జూలై 24 మేజర్ న్యూస్ (సూర్య):**



ఇనుగుర్తి మండలం కేంద్రంలోని రైతు వేదికలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు మురళీ నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్దిదారులకు ఆహార భద్రత పథకం కింద కొత్త రేషన్ కార్డులు అందజేశారు. అనంతరం ఇటీవలే మరణించిన బాధితుల కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్ర అన్యాయం చేశాయని గత పది సంవత్సరాల కాలం పాటు రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదని పేదలు ఎన్నిసార్లు ప్రయత్నించిన వారి మొరల్ని పెదవిపైకి తీసుకురాలేకపోయారని కాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకోని వారి సమస్యల పరిష్కారానికి నడుము బిగించిందని అన్నారు. ఆహార భద్రతతో పాటు, రేషన్ కార్డు ద్వారా పేదలకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని, ఇది న్యాయమైన హక్కుగా పరిగణించాలని అన్నారు. ఈ నెల 25 నుండి వచ్చే నెల 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని అన్నారు. రేషన్ కార్డులు పంపిణీ చేసి, కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు అని, ఇలా అతి తక్కువ కాలంలోనే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి పేదల ప్రభుత్వంగా ప్రజాధారణ పొందింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# గిరిజనేతర రైతులకు భూ హక్కు పత్రాలు కల్పించాలని ఎమ్మెల్యే కు వినతి.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జులై 24.**



మండలంలో అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బయ్యారం పర్యటన సందర్భంగా నారాయణపురం గ్రామంలో గిరిజన,గిరిజనేతర రైతులకు భూములకు సంబంధించిన హక్కు పత్రాలు కల్పించాలని,సాగు రైతులకు పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ రైతు భరోసా నిధులు కూడా విడుదల చేయాలని 70 సంవత్సరాల నుంచి గిరిజనేతరులు ఈ ప్రాంతంలో నివసి స్తున్నారని, భూములకు హక్కు పత్రాలు కల్పించాలని, గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీల,ఇందిరమ్మ ఇండ్ల సమస్యలను తెలియజేస్తూ ఎమ్మెల్యే కువినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జె.గణేష్, జె.వంశి, కోటి, జవాజ మల్లేశ్వరి, సాగర్, సురేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్ల తరబడి ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**నెల్లికుదురు జులై24 మేజర్ న్యూస్(సూర్య)**



ఏళ్ల తరబడి ఉన్నఉపాధ్యాయసమస్యలను వెంటనే పరిష్కరిం చాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులుమురళీకృష్ణ అన్నారు. గురువారంమండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలోఉప తహసిల్దార్ తరంగిని కి విద్యా రంగ సమ స్యలపై మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీఆధ్వర్యంలో మెమోరాడం అందజేశారు. అనంతరం యూఎస్పిసిజిల్లా నాయకులు మురళీకృష్ణతోకలిసి మండల రాజు మాట్లాడుతూజీవో నెంబర్ 25 ను సవరించి60 మంది విద్యార్థులు దాటితేనేముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను క్షణమే ఉపసంహ రించుకోవాలని అన్నారు.సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు.ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు వెంటనేనిర్వహించి,రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులబెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని అన్నారు.317 జీవో కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని,అన్ని రకాల పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనేవిడుదలచేయాలని30డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నితహసిల్దార్ ద్వారాముఖ్యమంత్రి దృష్టికి వెళ్లాలని మెమోరాండం అందజేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలోసంఘాల నాయకులు సుధాకర్, యాదగిరి, రామస్వామి, రమేష్, అమర్, రంజిత్, జనార్ధన్, యాకయ్య,అజయ్,యాకన్న,భాస్కర్,మధు,నరేందర్,దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

**ఇనుగుర్తి, జూలై 24, మేజర్ న్యూస్ (సూర్య):**
ఇనుగుర్తి మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఇనుగుర్తి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల చంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, మాజీ సర్పంచులు దార్ల రామ్మూర్తి, జాటోత్ హరిచంద్, మాజీ ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, మాజీ ఎంపిటిసిలు పింగిలి శ్రీనివాస్, మంగ్య నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్,గండు నాగన్న మరియు తదితరులు పాల్గొన్నారు.



# నేటి యువతరానికి స్ఫూర్తి కేటీఆర్



**దేవరుప్పుల జూలై 24 మేజర్ న్యూస్ (సూర్య):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదినోత్సవ వేడుకలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తీగల దయాకర్ గౌడ్ మాట్లాడుతూ గొప్ప విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్ అని అదే విధంగా హైదరాబాద్ ఐటి రంగంలో అనేక దేశ విదేశాల నుంచి వివిధ కంపెనీలను తీసుకువచ్చి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన నాయకుడు కేటీఆర్ అని అన్నారు. నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలిచే నాయకుడు కేటీఆర్ పేద ప్రజల ఆశాజ్యోతి కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు బీసి సెల్ మండల అధ్యక్షుడు మేకల సంపత్ యాదవ్ మండల యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్ మండల సీనియర్ నాయకులు ఈదునూరి నర్సింహరెడ్డి కారుపోతుల భిక్షపతి జోగు సోమనర్సయ్య కుతాటి నరసింహులు జేరిపోతుల సాయిలు గండిపెల్లి యాకయ్య చింత యాదగిరి చిలుపురం సోమయ్య బస్వ వెంకన్న బోనగిరి యాకస్వామి ఆవుల వీరన్న ఆగేశం బండి నర్సింహులు బోనగిరి యాకస్వామి తాటిపల్లి మహేష్ లొడ్డంగి వెంకటేశ్వర్లు బొట్టు ఇంద్రస్వామి జాటోత్ అమర్ సింగ్ బానోత్ గేమా నాయక్ యాకు నాయక్ శీల తిరుమలేష్ యాదవ్ కమాల్ గొడిశాల మల్లేష్ తునికి యాకన్న కారుపోతుల గిరి తాళ్లపల్లి మహేష్ నియోజకర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు ఆలకుంట్ల మహేష్ మండల టిఆర్ఎస్వి అధ్యక్షుడు పందెనబోయిన మధు యువజన నాయకులు గుండె రమేష్ పల్లెర్ల నవీన్ మేడ చిరంజీవి మహమ్మద్ పాషా సులుగూరి మహేష్ ఉడుత రాజు కుమార్ బూడిద ప్రశాంత్ నలుగూరి పరుశురాములు చింత నరేందర్ బట్ట వేణు భాషీపాక విజయ్ శివరాత్రి స్వామి జలుగం నరేష్ కారుపోతుల వెంకన్న ప్రశాంత్ కునుసోత్ మధు నాయక్ గంగారపు అరుణ్ ఉప్పుల సామ్రాట్ చింత కిరణ్ చింత అరుణ్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హత్యకేసులో దోషులుగా నిర్ధారణ..ముగ్గురికి జీవిత ఖైదు..

**తీర్పును వెలువరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ రఫి...**

**కోర్టు పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్..**

**కేసముద్రం,జూలై 24:**

ఓ హత్య కేసులో దోషులుగా నిర్ధారణ కావడంతో ముగ్గురు వ్యక్తులకు మహబూబా బాద్ జిల్లా ప్రధాన సెషన్స్ న్యాయస్థానం గురువారం సంచలన తీర్పు వెలువరించింది. దోషులకు 302 ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ ప్రకారం జీవిత ఖైదును విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ రఫి తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే.. కేసముద్రం మండలం, కోరుకొండపల్లి గ్రామానికి సంబంధించిన మహ్మద్ బాష, ఆయన సోదరుడు మహ్మద్ బాషూ మియా తన భూమిలో ట్రాక్టర్ తో దున్నుతుండగా మహమ్మద్ సైదులు, మహమ్మద్ యాకోబు, మహమ్మద్ రఫీ కలిసి కొడవళ్ళతో దాడికి దిగారు. దీంతో మహ్మద్ బాషు అక్కడికక్కడే చనిపోయాడు. దీంతో మృతుడు బాషు సోదరుడు మహ్మద్ బాష కేసముద్రం పోలీస్ స్టేషన్ లోని అప్పటి ఏఎస్ఐ రాంజీ నాయక్ కు పిర్యాదు చేయడంతో ఎఫ్ ఐ ఆర్ (నెంబర్ 165/2015 పీఎస్, కేసముద్రం) చేసి దర్యాప్తు అధికారి,సీఐ జే.కృష్ణారెడ్డి కి అప్పగించగా సదరు ముద్దాయిలని విచారించి కోర్టులో హాజరు పరిచి ఛార్జ్ షీట్ వేయగా ఇట్టి కేసులో మహబూబా బాద్ ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ 11 మందిని విచారించిన పిదప ఇట్టి కేసులో ముగ్గురు ముద్దాయిలకు జీవిత ఖైదు, ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు.ఇదిలా ఉండగా నేరానికి సంబంధించిన సాక్ష్యాలను న్యాయ స్థానానికి సమర్పించి, నేరస్థులకు శిక్ష పడేలా కృషి చేసిన ఏఎస్సై ఇస్లావత్ రాంజీనాయక్, దర్యాప్తు అధికారి జె. క్రిష్ణారెడ్డి, అనుసంధాన అధికారి, ఎస్సై ఎన్. జీనత్ కుమార్, ప్రస్థుత కేసముద్రం ఎస్సై జి. మురళీధర్ రాజు, మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక, సీఐ సర్వయ్య ను, కోర్ట్ పోలీసు సిబ్బందిని మహబూబా బాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.



# అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ

**పాలకుర్తి జూలై 24 మేజర్ న్యూస్ (సూర్య)**



పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ అన్న ప్రసాదం దాతలుగా మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు,చెన్నూరి వెంకటేశ్వర్లు,మంతెన విద్యాసాగర్, పూస్కూరి రాము, ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది.అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని,అదేవిదంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి.అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని వారన్నారు ప్రతి నెల అమావాస్య రోజు పాలకుర్తి మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నాగమళ్ళ సోమేశ్వర్,రాపాక ఉదయ్ అల్లాడి వాసవి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



**దేవరుప్పుల జూలై 24 మేజర్ న్యూస్ (సూర్య):**

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) దేవరుప్పుల మండల స్టీరింగ్ కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి యు ఎస్ పి సి చేపట్టిన దశలవారి పోరాటంలో భాగంగా గురువారం దేవరుప్పుల మండల తహశీల్దార్ ఆడెపు అండాలు కు మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా యు ఎస్ పి సి జనగామ జిల్లా స్టీరింగ్ కమిటి నాయకులు జి. కళావతి, నల్లనాగుల రాజు, ఎం. శ్రీనివాసా చారి, ఎస్. సత్తయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి ప్రక్రియను పూర్తి చేయాలని నూతన జిల్లాలకు డిఈవో పోస్టులను ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈవో పోస్టును నూతన మండలాలకు ఎంఈవో పోస్టులను మంజూరు చేయాలని ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి ఖాళీ పోస్టులను భర్తీ చేయలని ఉపాధ్యాయుల పెన్షనర్ల వివిధ రకాల బిల్లులను విడుదల చేయాలని ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను రద్దు చేయాలని 317 జివో బాధిత ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు తీసుకురావాలని గురుకుల టైం టేబుల్ సవరించాలని కేజీబీవీ మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని కేజీబీవీ యుఆర్ఎస్ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని మోడల్ స్కూల్ గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలోని పండిట్ పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని విద్యారంగంలో ఎన్ జి ఓ ల జోక్యాన్ని నివరించాలని అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భాగస్వామ్య సంఘాల నాయకులు ఎండి జహంగీర్ లక్షణ్ జీ వరప్రసాద్ ఈ. రమేష్ రాజేంద్రకుమార్ ఎస్. నవీన్ డి .జయకర్ ఎమ్. యాదగిరి అరుణ పాల్గొన్నారు.

## విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలి...

**స్టేషన్ ఘనపూర్, జులై24,మేజర్ న్యూస్ (సూర్య):**

గ్రామంలోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తెలంగాణ విద్యా కమిషన్ ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వర రావ్,డా.చారగొండ వెంకటేష్ లు గురువారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.అదేవిధంగా మధ్యాహ్న భోజనం సక్రమంగా అధిస్తున్నారా పరిశుభ్రత పాటిస్తున్నారా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠాలు సరిగా అర్థం అవుతున్నాయా అని అడిగి 10 విద్యార్థుల తో చదివించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య బోధన ఉంటుందన్నారు.ఇంగ్లీష్ ధారాళంగా మాట్లాడాలని కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని అప్పుడే జీవితంలో రాణిస్తారని తెలిపారు.ప్రతి రోజు ఉదయం 5 గంటలకు నిద్ర లేచిన వారు జీబితంలో అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు.అనంతరం ఉపాధ్యాయుల డైరీలను,పాఠ్యప్రణాళికలు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని దానికి తగ్గట్టు ఉపాధ్యాయులు పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో కొమురయ్య,ఉపాధ్యాయుడు కొల్లూరు ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హుడికి ఇల్లు

**ఇండ్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందవద్దు.. అర్హులందరికి విడతల వారీగా మంజూరు**

**79 మందికి మంజూరి పత్రాల పంపిణీ.. చిన్నకోడెపాక రైతు వేదికలో ఎమ్మెల్యే గండ్ర**

**గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు.. బాలయ్యపల్లిలో ప్రారంభోత్సవం**

**ప్రజల నిధులకూ, హక్కులకూ గౌరవంగా పాలన.. ఎమ్మెల్యే జీఎస్సార్ స్పష్టం**



**కొత్తపల్లిగోరి (రేగొండ), జూలై 24, మేజర్ న్యూస్ (సూర్య) :** ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హుడికీ ఇల్లు వస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్న భరోసాను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వ్యక్తం చేశారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో గురువారం చిన్నకోడెపాక రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో 79 మంది లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో శ్మశాన వాటికలు, వైకుంఠదామాలు మాత్రమే నిర్మిస్తే... ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపే ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చేపడుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం వంటి పథకాలు పేదలకు చేయూతనిస్తున్నాయని తెలిపారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలిపోయిందని గుర్తుచేస్తూ.. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడడంలో ప్రజా ప్రభుత్వం ముందుందన్నారు. ఇల్లు ప్రతి అర్హుడికీ హక్కు,ఇందిరమ్మ రాజ్యంలో అది వాస్తవం అవుతుంది అని స్పష్టం చేశారు.

సీసీ కెమెరాలు గ్రామీణ భద్రతకు నూతన దిశ బాలయ్యపల్లి గ్రామంలో రూ. 1.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జీఎస్సార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తొట్ల తిరుపతి యాదవ్ సహకారంతో, పోలీసు శాఖ ప్రోత్సాహంతో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. నేరాల నివారణ, దోషుల గుర్తింపు, విచారణలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రతి ఇంటి ముందు కెమెరా ఉంటే గ్రామంలో భద్రతకు పునాది పడుతుందని వివరించారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, దుకాణాలు, కాలనీల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, సీఐ మల్లేష్ యాదవ్,ఎంపిడిఓ రాం ప్రసాద్, ఎమ్మార్వో లక్ష్మీ రాజయ్య, పలువురు జిల్లా, మండల నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓడిపోయిన ఫ్రస్టేషన్లో ఏం మాట్లాడుతున్నారో మీకే తెలియట్లేదు

**రైతులకు నీళ్లు తీసుకొచ్చింది మేము చెప్పుకొని తిరిగేది మీరా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు**

**దేవరుప్పుల జూలై 24 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో గురువారం పత్రిక సమావేశం ఏర్పాటు చేసి చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసారపు ధర్మారెడ్డి టీపీసీసీ యువనాయకులు ఓయూ జేఏసీ మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు డాక్టర్ నరేందర్ పవార్ మాట్లాడుతూ శ్రీవానకొండయ్య లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని సిజిఎఫ్ నిధుల నుండి కోటి రూపాయల జీవో తీసుకొచ్చారని తెలుపడానికి మీడియా సమావేశాన్ని నిర్వహించామని, ప్రజల కోరిక మేరకు ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు తీసుకొచ్చారని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శ్రీవానకొండయ్య దేవస్థాన అభివృద్ధికి కోటి అరవై లక్షల రూపాయలు మంజూరు చేయించింది కేవలం రోడ్డు నిర్మాణానికే అని మేము తీసుకొచ్చిన జీవోను మళ్ళీ కొత్త జీవోగా తీసుకొచ్చారని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకులను, మీ మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, మా ఎమ్మెల్యే తీసుకొచ్చిన జీవోలో ఆలయంలో గర్భగుడికి, కంపౌండ్ వాల్, ఆలయ అభివృద్ధికని, రోడ్డు నిర్మాణానికి కాదని, అదే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వానకొండయ్య గుట్ట మైనింగ్ పర్మిషన్ ఇరవై సంవత్సరాలు కొనసాగేటట్లు తీసుకొచ్చారని, అప్పుడుంది మీ ప్రభుత్వం, మీ మంత్రినేనని, కాంగ్రెస్ ప్రభుత్వం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదని, ఐదు రోజుల్లో రైతులకు నీళ్లు తీసుకొస్తామని తెలిపి పాలకుర్తి నియోజక వర్గానికి నీళ్లు తెప్పించి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూశామని, మీ ప్రభుత్వహయాంలో చేయని పనులను మా ప్రభుత్వం చేసి చూపిస్తుందని, బీఆర్ఎస్ జిల్లా నాయకుడని చెప్పుకునే అతను ఏనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదు, మేము ఎప్పుడూ చూడలేదని,బీమీరు మాట్లాడుతున్న కల్లిబొల్లి మాటలకు ప్రజలు అయోమయంలో పడుతున్నారని, మీరు ఓడిపోయి ఫ్రస్టేషన్ లో ఉండి ఏం మాట్లాడుతున్నారో ఎవరికీ అర్థం కావడంలేదని, మా ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో రివ్యూ మీటింగ్ జరిగిన తర్వాత కూడా మీరు పాదయాత్ర చేయడం హాస్యాస్పదమని, రైతులకు నీళ్లు మేము తీసుకొస్తే చెప్పుకుని తిరిగేది మీరా? మీరు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు కూడా మిమ్మల్ని విమర్శించలేదని, దమ్ముంటే ఝాన్సీరెడ్డిని పోటీ చేయమనడం కాదు దమ్ముంటే మీ దయాకర్ రావును మాతో జెడ్పీటీసీగా, ఎంపీటీసీ గా పోటీ చేసి గెలిపించండని, పాలకుర్తి నియోజక వర్గాన్ని ఏలుతున్న కామునిభూతాన్ని తరిమి దేవతను తెచ్చుకున్నామని, పాలకుర్తి ఎమ్మెల్యే ఒక మహిళ కాబట్టి అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని, ఒక మహిళతో ఓడిపోయి తట్టుకోలేక వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని, ఎర్రబెల్లి ట్రస్టుపై ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో, మా ఝాన్సీరెడ్డి ట్రస్టుపై ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో మేము చెబుతామని, ఇంకోసారి మా నాయకురాలిపై, మా నాయకులపై దమ్ము, దమ్ము అని మాట్లాడితే ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి,ఎస్టీ,మైనారిటీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్,భూక్య సజ్జన్,మహ్మద్ రసూల్,మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కొంగరి ఉమేష్,దేవరుప్పుల,కామారెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పల ఉప్పలయ్య, ఓడపల్లి పుల్లయ్య,నాయకులు బోనగిరి యాకస్వామి,అందే యాకయ్య,రెడ్డిరాజుల రమేశ్, ఓడపల్లి రవీందర్,తోటకూరి పాండుకృష్ణ, పారుపల్లి శ్రీను,మండల నాయకులు, గ్రామ నాయకులు,యూత్ నాయకులు, పాల్గొన్నారు.




## ఘనంగా కేటీఆర్ జన్మదినోత్సవ వేడుకలు

**పాలకుర్తి జూలై 24, మేజర్ న్యూస్ (సూర్య):**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదినోత్సవ వేడుకలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం పాలకుర్తి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ గొప్ప విజన్ ఉన్న నాయకుడు కేటీఆర్ అని అదే విధంగా హైదరాబాద్ ఐటి రంగంలో అనేక దేశ విదేశాల నుంచి వివిధ కంపెనీలను తీసుకువచ్చి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన నాయకుడు కేటీఆర్ అని అన్నారు. నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలిచే నాయకుడు కేటీఆర్ పేద ప్రజల ఆశాజ్యోతి కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో హెల్మెట్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు,పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పబ్బతి వెంకట్ రెడ్డి,జరుపుల బాలు నాయక్,దొంతమల్ల గణేష్,కత్తి సైదులు,వెన్నమనేని మురళీదార్ రావు,లాకావత్ వెంకట్ నాయక్,బీరెల్లి రవి వర్మ,యాకుబ్ నాయక్,పోశాల వెంకన్న,పసులది వెంకటేష్,గాదెపాక శ్రీనివాస్,కోలా నారాయణ, లాకావత్ సురేష్ నాయక్,బత్తిని మదన్,గడ్డం హరికృష్ణ,జిట్టబోయిన రమేష్,నిమ్మల అనిల్,ఎండీ యాకుబ్, ఎండీ రాజ్ మహ్మద్ అన్ని గ్రామాల బి ఆర్ యస్ పార్టీ నాయకులు, అభిమానులు,కార్యకర్తలు,యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**కొత్తగూడ, జూలై 24 (మేజర్ న్యూస్ (సూర్య)**



భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను కొత్తగూడ మండలంలోని గుంజేడు ముసలమ్మ దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కెటిఆర్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్, మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ వెంకటేష్, గుంజేడు ముసలమ్మ మాజీ ట్రస్ట్ బోర్డు చెర్మన్ వాసం వెంకన్న,మాజీ సర్పంచ్ బానోత్ వీరన్న, బానోత్ కిషన్,గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లు రవి, చాగంటి నారాయణ, బాలకొమురయ్య, నాయకులు లెంకలపల్లి శ్రీను, బానోత్ రవీందర్, బానోత్ అశోక్, పస్తం ఎల్లయ్య. తదితరులు పాల్గోన్నారు.

## కొండచిలువ కలకలం.

**కొత్తగూడ, జూలై 24 (మేజర్ న్యూస్ (సూర్య)**

మండలంలోని గుంజేడు ముసలమ్మ ఆలయం వద్ద గల కోళ్ల షాపులోకీ కొండ చిలువ రావడం కలకలం రేపింది .గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు భక్తులు ఎవరూ జాతరకు రాకపోవడంతో చికెన్ షాప్ యజమాని యాకుబ్ రెండు రోజులు చికెన్ షాప్ మూసి వేయడం జరిగింది. మళ్లీ తిరిగి గురువారం రోజుఉదయం చికెన్ షాప్ తీయడానికి వెళ్లిన యాకుబ్ కోళ్ల స్టాండ్ లో చూడగా కొండచిలువ తన కంట పడింది. వెంటనే షాప్ యజమాని యాకుబ్ అక్కడ నుండి భయంతో పరుగులు తీశాడు. అప్పటికే అందులో ఉన్న రెండు కోళ్లను మింగేసింది. దీంతో వెంటనే షాపు యజమాని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా వెంటనే సమాచారం అందుకున్న గూడూరు రేంజ్ అడవి శాఖ అధికారులు షాప్ వద్దకు చేరుకొని గూడూరు ఎఫ్ఆర్ఓ నేతృత్వంలో సెక్షన్ ఆఫీసర్ హట్టే సింగ్, బీట్ ఆఫీసర్ సూరయ్యలు కొండచిలువను పట్టి ఫారెస్ట్ లో వదిలేశారు.



# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టూల్స్ తరగతుల ప్రారంభం




**స్టేషన్ ఘనపూర్, జులై 24,మేజర్ న్యూస్(సూర్య):**
స్టేషన్ ఘనపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టూల్స్ తరగతులను మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ 1 నుంచి 5వ తరగతి వరకు ఫౌండేషన్ లిటరసీ న్యూమర్సి ప్రోగ్రాంకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎంపికైన పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్లు ఏర్పాటు చేసి ఏఐ లెర్నింగ్ టూల్స్ అయినా అసిస్టెంట్ లాంగ్వేజ్ లెర్నింగ్, అసిస్టెంట్ మ్యాథమెటిక్స్ లెర్నింగ్ లను ఇన్స్టాల్ చేస్తున్నారని పేర్కొన్నారు. 3,4,5వ తరగతుల విద్యార్థులు ఎఫ్ ఎల్ ఎన్ ద్వారా నేర్చుకున్న అంశాలను కంప్యూటర్ ముందు చదివితే లోపాలను గుర్తిస్తుందని తధానుగుణంగా టీచర్లు ఆయా విద్యార్థులు ఏ అంశంలో వెనుకబడి ఉన్నారో గుర్తించి ప్రత్యేక శిక్షణ అందించనున్నారని తెలిపారు. విద్యార్థుల్లో చదవడం, రాయడం, లెక్కలు చేయడం వంటి సామర్థ్యాలు పెంపొందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) ఎంతగానో దోహద పడుతుందని, వారి సామర్థ్యాన్ని మరింత మెరుగుపరిచే విధానంలో ఎంతో ఉపయోగ పడుతుం దన్నారు. ఇంతకుముందు ప్రాథమిక విద్యార్థులకు కనీస అభ్యర్థన సామర్థ్యాల పెంపునకు ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామును అమలు చేశారనీ, ఇప్పుడు మరోసారి ఏఐ విద్యతో విద్యార్థుల్లో మరింత నైపుణ్యాలు పెంపొందించవచ్చని అన్నారు. ఈ కార్య క్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మిసరగండ్ల సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రణీత ఏఏపీసి చైర్మన్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నీలిమ, అపర్ణ, జ్యోతి,పద్మ, ప్రవీణ్ కుమార్,ఎమ్మార్సీ సిబ్బంది గిరి, లవన్, జ్యోతి శ్రీలత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

## -సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి.

**రాయపర్తి,జులై 24(మేజర్ న్యూస్ సూర్య):**



ఈ నెల 30,31 తేదీలలో వరంగల్ లో జరుగబోయే భారత కమ్యూనిస్టు పార్టీ వరంగల్ జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి కోరారు. గురువారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల నాల్గవ మహాసభ బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా జిల్లా కార్యదర్శి మేకల రవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల రవి మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం రజాకారు సైన్యాలను ఎదుర్కొని నిజాం ప్రభుత్వాన్ని గద్దె దించి తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూములను పంచిన ఘనత సిపిఐ పార్టీ సొంతమని అన్నారు. గత 100 సంవత్సరాల నుండి సిపిఐ పార్టీ దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పోరాటాలను నిర్వహించిన చరిత్ర సిపిఐ పార్టీకి మాత్రమేనని అన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజలు అనేక రకాల కొత్త కొత్త సమస్యలను ఎదుర్కొంటున్నారని, మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. ప్రచార ఆర్భాటాలకే పరిమితమై ధనిక వర్గాల కోసం కార్పొరేటు వ్యక్తుల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి మోడీ కృషి చేస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా పేద మధ్యతరగతి ప్రజల సమస్యలను పరిష్కరించాలని లేదంటే మోడీని గద్దె దింపే వరకు ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.కె బాష్మియా,పనాస ప్రసాద్,జిల్లా కార్యవర్గ సభ్యులు సంఘీ ఎలంధర్,జిల్లా సమితి సభ్యులు ఎండి అక్బర్,గాజు యాకయ్య, మండల నాయకులు నర్సయ్య, నంధ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**రాయపర్తి,జులై 24(మేజర్ న్యూస్ సూర్య):**



మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డిమండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,బద్దం వేణుగోపాల్ రెడ్డి,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,గజవెల్లి ప్రసాద్, అనిరెడ్డి యకూబ్ రెడ్డి,కుక్కల భాస్కర్, దేదావత్ వెంకన్న, బొడ్డు రంగయ్య,బండి రాజబాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము,అనంతుల కృష్ణ రెడ్డి, పోగులకొండ వేణు, కుందూరు యాదగిరి రెడ్డి ఎండి అన్వర్ మొర్రి రాజేందర్ చిడిమిళ్ళ అశోక్ రాంపల్లి రాజయ్య పెద్దగోళ్ళ రాజు, బొమ్మెర వీరాస్వామి, ఎండీ యూసఫ్, పాము మనోహర్, బంకు యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, బొమ్మెర మహేష్, నేతవత్ మన్సుర్, భూక్య రవి, ఎండీ యకూబ్, నేతవత్ శ్రీధర్, గుగులోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



**ఆత్మకూరు జూలై 24, మేజర్ న్యూస్ (సూర్య):**
గురువారం ఆత్మకూరు మండలం లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయం( పెద్దాపూర్ )లో ఆత్మకూరు నోడల్ అధికారి సిద్దార్థ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఇన్చార్జ్ డిడబ్ల్యూ కవితా రాణిని వంట సామాగ్రి బియ్యం, పప్పులు ఇతర సరుకుల లో నాణ్యత ప్రమాణాలు పరిశీలన చేసి వివరాలు అడిగినారు. వంటగది పరిశుభ్రత ను పరిశీలించారు. పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాల గురించి విద్యార్థులను, ప్రిన్సిపాల్ దామెర అనితను, ఏటీపీ చంద్రకళను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా నీటి సౌకర్యాలు తగినంతగా ఉండాలని అందుకు శ్రద్ధ చూపాలని సూచించారు . అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు

# క్రాంతి హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్



**కేసముద్రం,జూలై 24:**
కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రాంతి హాస్పిటల్ ను గురువారం మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్,డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి వైద్యం నిమిత్తం వచ్చే నిరుపేద ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యం అందించాలని, లాభాపేక్ష తో కాకుండా సేవా భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ట్రాన్స్పోర్ట్ అథారిటీ జిల్లా సభ్యులు రావుల మురళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, బండారు దయాకర్ తోపాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మనసున్న మారాజులు

**తరిగొప్పుల జూలై 24 మేజర్ న్యూస్ సూర్య**



మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన పల్లె లక్ష్మి అనారోగ్యంతో గురువారం రోజున మృతి చెందగా కడుపేదరికంలో ఆ కుటుంబం ఉండగా దహన సంస్కారాల నిమిత్తం గ్రామస్తులు పోగుచేసిన సుమారు 70000 రూపాయలు బాధిత కుటుంబానికి దాన సంస్కారాల నిమిత్తం అందజేశారు గ్రామస్తులు అందించిన సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# నిరుపేదలకు ఆకలి తీర్చే దే కాంగ్రెస్ పార్టీ



**మహబూబాబాద్ జులై 24 మేజర్ న్యూస్ (సూర్య)**

ప్రతి పేదవాడికి భరోసా కాంగ్రెస్ పార్టీ,ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు లు అందించేది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ఎస్ టి సెల్ రాష్ట్ర కో అర్డినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా,సుందరయ్య నగర్ తండా 15 వ వార్డ్ గుంనూర్ మున్సిపాలిటీ పరిది లో కొత్త రేషన్ కార్డు ల లబ్ధిదారుల కు అడ్డర్ కాపీలు అందచేశారు. ఈ సందర్భంగా వెంకట్ నాయక్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు అందివ్వడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని, స్థానిక పార్లమెంటు సభ్యులు పొరిక బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్,ట్రైకా చైర్మన్ తేజవాత్ బెల్లయ్య నాయక్,డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భారత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ టి సెల్ రాష్ట్ర కో అడినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డు ల లబ్ధిదారులకు అడ్డర్ కాపీలు పంపిణి కార్యక్రమం జరిగింది వెంకట్ నాయక్ మాట్లాడుతూ రేషన్ పథకంలో తుంగతుర్తి నియోజవర్గంలో జులై 14 న పేదల పాలిట దేవుడు, ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి తిరుమలగిరి లో ప్రారంబించాడు అని 4.76 లక్షల కొత్త రేషన్ కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జారీ చేసారని అన్నారు. రేషన్ పథకంలో మరో మైలురాయికి చేరిందని దీంతో మొత్తంగా ఇప్పటివరకు 15.53 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు పేద వాడికి ఆకలి తీర్చుడానికి ఉచిత సన్న బియ్యం పంపిన చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీదే అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతు భరోసా, రైతు బీమా, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయలు, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, పండించిన వరి పంటకు 500 రూపాయలు బోనస్, భద్రాచలం రాములవారి అభివృద్ధికి 34 కోట్లు, ఎస్సీ వర్గీకరణ, తెలంగాణలో కుల గణన, ఒక్కో నియోజకవర్గానికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణం, ప్రతి పేదవాడికి సన్నబియ్యం, భూభారతి అమలు, బీసీలకు 42%స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అమలు జరుపుకోవడం జరిగింది. అని అన్నరు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రధాన కార్యదర్శి చెన్నూరి విజయ లక్ష్మి, జిల్లా నాయకులు సంపంగి రామచ్చేంద్రు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లి దుర్గేష్,బిల్ కలెక్టర్ శ్రీను గౌడ్,మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముంజాల రాజేందర్ గౌడ్, ఓబిసి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెన్నా సీతారాములు , ఓబీసీ సెల్ టౌన్ అధ్యక్షులు లింగాల వీరభద్ర గౌడ్, ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షులు తేజవాత్ శంకర్ నాయక్,ఎస్కే యాకుబ్ పాషా మైనార్టీ సెల్ నాయకులు, ఎస్కే గఫూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొత్త యుగంధర్ రెడ్డి జిల్లా రైతు కూలీ సంఘం, అధ్యక్షుడు,, బోడ రాము కాంగ్రెస్ పార్టీ నాయకులు, బోడ సుందర్, ఆంగ్లి, దేవి,రాధా, హమ్మి, క్రాంతి,కమ్లి,సుక్కి, మంగ్లీ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధి దారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో యువత ముందుండాలి

మండల ప్రబారి చిలుకూరివెంకన్న

నూతన మండల ప్రధాన కార్యదర్శిగాజాటోత్ యుగంధర్.....



**నెల్లికుదురు జులై 24 మేజర్ న్యూస్(సూర్య)**

స్థానిక సంస్థల ఎన్నికలలోముందుండాలని బిజెపి మండల ప్రబారీ చిలుకూరివెంకన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోనిగెస్ట్ హౌస్ లో స్థానికసంస్థలఎన్నికలపైబిజెపి మండలఅధ్యక్షులు చందురాజుయాదవ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యశాల కార్యక్రమంలోనూతన మండల ప్రధాన కార్యదర్శిజాటోత్ యుగంధర్ కి నియామక పత్రాన్ని అందచేశారు.అనంతరం వెంకన్న మాట్లాడుతూరాబోయే తరానికియువత ముందంజలో ఉండిభారతీయ జనతా పార్టీని ప్రతి గ్రామంలోబలోపేతం చేయాలని,బూత్ కమిటీలు పూర్తిచేసిస్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.మండలాధ్యక్షులు చందురాజు మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినామండలశాఖసిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలనుప్రజల్లోకి తీసుకువెళ్లి విజయం సాధిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోరాసయాకిరెడ్డి,బాదావత్ సురేష్, జిల్లా వర్కోర్డు కో కన్వీనర్ మహమ్మద్ ముస్తఫా, కుక్కల ఐలయ్య,మండల సీనియర్ నాయకులు వంగాల రామచందర్,బిజెపి వైస్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల శివసాయిగౌడ్,తోట రమేష్,నిమ్మకంటి యాకన్న,రొయ్యలచంటి,తోట సురేష్,బొబ్బల్లకృష్ణ, బొల్లంపల్లి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా వసతి గృహాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే మురళీ నాయక్..

**కేసముద్రం, జూలై 24:**



కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన,ఎస్సీ బాలుర వసతి గృహాలను గురువారం మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టోర్ రూమ్స్, వంటగది, త్రాగునీరు టాయిలెట్స్ లను ఎమ్మెల్యే పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉన్న సన్న బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను,విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని ఎమ్మెల్యే పరిశీలించి నిర్వాహకులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ట్రాన్స్ పోర్ట్ అథారిటీ జిల్లా సభ్యులు రావుల మురళి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, బండారు దయాకర్, ముదిగిరి సాంబయ్య, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గోవిందు కొమురయ్యకు ఆర్టీసీ అధికారుల పరామర్శ....



**స్టేషన్ ఘనపూర్ (చిల్పూర్), జులై 24,మేజర్ న్యూస్(సూర్య):**

జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రానికి చెందిన గోవిందు కొమురయ్య మాదిగకు ఈనెల 15 న భువనగిరి వివేరా హొటల్ వద్ద జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు ప్రైవేటు లారీ ఢీకొన్న ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న గోవిందు కొమురయ్య వెన్నుముక విరిగి కాళ్లు చేతులు పడిపోవడం వలన ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు.బాదితుడు హైదరాబాద్ బోడుప్పల్ లోని అభయ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.ఈ సందర్భంగా గురువారం జనగామ డిపో అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ నాయక్,సేఫ్టీ వార్డెన్ కుర్ర సురేందర్ బాధితున్ని పర్మార్శించారని జిల్లా స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ మారపాక రవి తెలిపారు.ఈ విషయంపై భువనగిరి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారని ఆయన తెలిపారు.

# అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**దేవరుప్పుల జూలై 24 మేజర్ న్యూస్ (సూర్య):**

దేవరుప్పుల మండల కేంద్రంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని మండలానికి చెందిన ఆర్యవైశ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఇరుకుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా వనమాల శ్రీనివాస్ కోశాధికారిగా యామ సంతోష్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్న ప్రసాద వితరణ గొప్పదని అన్నారు. పది మందికి అన్నప్రసాద వితరణ చేయడం వల్ల పుణ్యం కలుగుతుందని ఆర్యవైశ్యుల సహకారంతో ప్రతి అమావాస్యకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ యామ ఆంజనేయులు ఆర్మీ జవాన్ ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న సందర్భంగా జై వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో ఆర్మీ జవాన్ ను శాలువాతో ఘనంగా సత్కరించి దేశ రక్షణలో ఆయన చేసే సేవలు ఎంతో గర్వకారణం అని కొనియాడుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు బుక్క రామయ్య బెలిదే నరసయ్య గజ్జి సోమయ్య శ్రీరంగం నర్సయ్య కందుకూరి రవి గట్టు రవి ఇమ్మడి బిక్షపతి యామ ఆంజనేయులు శ్రీరంగం సందీప్ మాశెట్టి గౌతం వనమాల సురేష్ జూలకంటి మల్లికార్జున్ బుక్క శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో గోరింటా సంబరాలు

**మహబూబాబాద్ టౌన్ జూలై 24 మేజర్ న్యూస్ (సూర్య)**

మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక రెడ్యా నాయక్ కాలనీ నందు అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో కలిసి టీచర్ రోజా ఆషాడం మాసం చివరి రోజు కావడంతో గోరింటా సంబరాలు ఘనంగా నిర్వహించారు. గోరింటాకును టీచర్ రోజా పిల్లలతో కలసి సేకరించి వారి చేతులకు అందమైన చందమామలు పెట్టి వారి కుటుంబ సభ్యులతో ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా పిల్లలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

